వైఎస్ఆర్ కడప వార్త
తెలుగు జాతీయ దినపత్రిక
మంగళవారం 31 మార్చి 2026



## బ్రహ్మంగారి హుండీల ఆదాయం 22 లక్షలు..

బ్రహ్మంగారిమఠం మార్చి 30 ప్రభాతవార్త

జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి మఠం నందు 45 రోజుల వ్యవధిలో హుండీలను మఠాధిపతి శ్రీ వీర దర్మజ వెంకటాద్రి స్వామి ఆధ్వర్యంలో లెక్కింపు కార్యక్రమం నిర్వహించామని మేనేజర్ ఈశ్వరయ్య చారి తెలిపారు. హుండీల లెక్కించగా వచ్చినటువంటి ఆదాయము 22,56,277 గర్భాలయంలోని హుండీలు మరియు శ్రీ కనుమ పోలేరమ్మ దేవత దేవాలయం హుండీలతో కలిపి బంగారం 58గ్రాముల. 100మిల్లిగ్రాములు, వెండి 52 గ్రాములు వచ్చియున్నది. ఈ లెక్కింపునకు దేవాదాయ శాఖ పర్యవేక్షణ అధికారి పకీరుపల్లి, కార్యనిర్వహణాధికారి సురేష్ కుమార్ రెడ్డి,భక్తులు, సేవ సమితి వారు,మరియు సేవకులు,ఆలయ సిబ్బంది మరియు పుర ప్రజలు సమక్షంలో లెక్కించడం జరిగినది.



## మామిడి రైతులపై వరుణ దేవుడి ప్రతాపం..

సుండుపల్లె, మార్చి 30,ప్రభాతవార్త :

సుండుపల్లె మండలంలో అక్కడక్కడ వరుణ దేవుడు ప్రతాపం చూపించాడు. వివరలలోకి వెలితే ఆదివారం సాయంత్రం అనూహ్యంగా భయంకరమైన గాలులతో కూడిన వర్షం పడింది.అసలే అరకొర మామిడిపంట గాలికి రాలిపోయి మామిడి రైతుకు తీవ్రనష్టం వాటిల్లింది.అక్కడక్కడ దారికి ఇరువైపుల చెట్లు విరిగి పడిపడి పోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.మండల వ్యాప్తంగా విద్యుత్ కు అంతరాయం ఏర్పడింది విద్యుత్ శేఖ సిబ్బంది కొంతవరకు అంతరాయన్ని సరిచేసారు.



### పట్టణ పేదల సొంతింటి కల సాకారం..

# ప్రభుత్వ సాయం అభినందనీయం..

### జేసీ, ఎమ్మెల్యేలతో కలిసి కడప నగరంలో టిడ్కో గృహాలకు గృహ ప్రవేశం



కడప, మార్చి 30 ప్రభాతవార్త :

పట్టణ పేదల సొంతింటి కలను సాకారం చేసిన ఘనత ప్రభుత్వానిదే అని మంత్రి సవిత పేర్కొన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి నుండి ఆంధ్రప్రదేశ్ టౌన్షిప్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్, హౌసింగ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది గృహాలను ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. ఈ నేపథ్యంలో మన జిల్లా స్థాయి ప్రారంభోత్సవ కార్యక్రమానికి కడప లక్ష్మీ నగర్ టిడ్కో కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా ఇంచార్జి మంత్రి సవితతోపాటు ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే ఆర్. మాధవి రెడ్డి, జేసీ డా. నిధి మీనా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి మంత్రి మాట్లాడుతూ.. ఇళ్లు లేని పట్టణ పేదింటి మహిళలకు వారి సొంతింటి కలను సాకారం చేయడంలో ప్రభుత్వం చేపడుతున్న విధానాలు అభినందనీయమన్నారు. ఈ పంపిణీ చేయడంతో పాటు ఇళ్లను మంజూరు చేయడంలో, లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా చేపట్టడం జరిగిందన్నారు. కడప మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ప్రధాన మంత్రి ఆవాస్ యోజన అర్బన్ పథకంలోని అఫోర్డబుల్ హౌసింగ్ ఇన్ పార్ట్నర్షిప్ పథకం ద్వారా APTIDCO నిర్మించిన బి+3 గృహాల ప్రారంభోత్సవం జరుగుతున్న ఈ శుభ సందర్భంగా మీ అందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఏపీ టిడ్కో ద్వారా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన (అర్బన్) AHP పథకం కింద కడప నగరపాలక సంస్థ పరిధిలో మొత్తం 2,432 బి+3 గృహాలు నిర్మించబడుతున్నాయి. వాటి వివరాలు క్రింది విధంగా ఉన్నాయన్నారు. కడప నగరంలో ఫేస్1, 2 లలో కలిపి మొత్తంగా 2432 గృహాలకు ప్రారంభోత్సవం చేయడం జరిగిందన్నారు. ఫేస్1 లో భాగంగా లక్ష్మీనగర్‌లో మొత్తం 992 గృహాలు నిర్మించడమైనదన్నారు. వీటి నిర్మాణానికి రూ. 78.16 కోట్ల అంచనా వ్యయంమంజూరు కాగా.. ఫేస్1, లక్ష్మీనగర్‌లో గృహ నిర్మాణ పనులు పూర్తిస్థాయిలో పూర్తయ్యాయన్నారు.

ఫేస్11లో భాగంగా చలమారెడ్డి పల్లి నగర్లో మొత్తం 1,440 నిర్మించబడుతున్నాయి. వీటి నిర్మాణానికి అంచనా వ్యయం రూ. 100.52 కోట్లు. ప్రస్తుతం గృహ నిర్మాణ పనులు సుమారు 80 శాతం పూర్తయ్యాయి. మిగిలిన పనులను త్వరలో పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడం జరుగుతుందన్నారు. ఈ భవనాలు ఆధునికమైన షియర్ వాల్ టెక్నాలజీ ద్వారా నిర్మించబడినవి. ఇందులో గోడలు అన్నీ ఠిదిది కాంక్రీట్ తో నిర్మించబడ్డాయని, అందువల్ల ఈ గృహాలు అత్యంత నాణ్యతతో, మరియు దీర్ఘకాలం ఉపయోగపడే విధంగా నిర్మించబడ్డాయన్నారు. ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో భాగస్వాములైన ముఖ్యమంత్రికి, ప్రజాప్రతినిధులకు, అధికారులు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు.

ఎమ్మెల్యే మాధవి రెడ్డి మాట్లాడుతూ ఈ రోజు పేద ప్రజలందరికీ పండుగ రోజు అని, వారి సొంతింటి కల సాకారం అయిన శుభదినం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన "సొంతింటి ఇళ్లు" ఎన్టీఆర్ హౌసింగ్ పథకం పేదల సొంతింటి కలను సాకారం చేసిందని, ఇది రాష్ట్ర చరిత్రలోనే మహత్తరమైన ఘట్టం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పట్టణ,. ప్రాంత పేద ప్రజలకు లక్షల మందికి పైగా పేదప్రజల సొంతింటి కల సాకారం చేసిన రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమానికి మారుపేరుగా నిలిచిందన్నారు. కేవలం ఇంటి స్థలాల పంపిణీనే కాకుండా పట్టణ ప్రాంత లబ్ధిదారులకు అన్ని రకాల వసతులతో బహుళ అంతస్తుల భవనాలను నిర్ణయించి ఇవ్వడం పట్ల పట్టణ పేద ప్రజల్లో ఆనందం వెల్లివిరుస్తోందన్నారు.

పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం హౌసింగ్ పథకాన్ని పరిపూర్ణ స్థాయికి తీసుకొచ్చి అన్ని వసతులతో రూపుదిద్దుకున్న లబ్ధిదారుల గృహాలకు ఈ రోజు సామూహిక గృహ ప్రవేశాలు చేసే శుభ కార్యక్రమాన్ని చేపట్టడం సంతోషించదగ్గ విషయం అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా.. ఓ బృహత్తర కార్యంగా, పండుగ వాతావరణంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం శుభపరిణామం అన్నారు. అంతకుముందు జిల్లా ఇంచార్జి మంత్రి సవిత, ఎమ్మెల్యే. మాధవి రెడ్డి, జాయింట్ కలెక్టర్ డా.నిధి మీనా, శోభాయమానంగా ముస్తాబైన నూతన గృహాలకు గృహ ప్రవేశాలు చేసి పలు గృహాల్లోకి వెళ్లి లబ్ధిదారులకు అభినందనలు తెలుపుతూ వారి సొంతింటి కల సాకార సంబరాల్లో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ గండికోట వెంకటసుబ్బయ్య, షేక్ కార్పోరేషన్ చైర్మన్ ముక్తియర్, పాల కొండ్రాయుడు దేవస్థానం చైర్మన్ రెడ్డెయ్య యాదవ్, నగర కమిషనర్ రాకేష్ చంద్రం, ఆర్. శ్రీనివాసులు రెడ్డి, జిల్లా నాయకులు భూపేష్ రెడ్డి, పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ సేవలు వెలకట్టలేనివి



ఆడపడుచుల కష్టాల నుంచి గట్టెక్కించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చేస్తున్న సాయం వెలకట్టలేనిది. పదేళ్ల కిందట చంద్రబాబు టిడ్కో ఇంటిని మంజూరు చేశారు. అనంతరం వచ్చిన ప్రభుత్వం నిర్వాకం వల్ల ఇంటి నిర్మాణం పూర్తయినా ఇంట్లో అడుగు పెట్టలేని పరిస్థితి నెలకొంది. బాడుగా ఇళ్లలో అద్దెలు కట్టుకోలేక అవస్థలు పడ్డాం. మళ్ళీ చంద్రబాబు హయాంలో మా సొంతింట్లో అడుగుపెడుతున్నాం. ధన్యవాదాలు.

**తనికంటి వెంకట లక్షుమ్మ, ఆర్.కె. నగర్, కడప.**

### ప్రభుత్వ రుణం తీర్చుకోలేం..



మాది సామాన్య కుటుంబం. మహిళల సంక్షేమమే ధ్యేయంగా మహిళలకు పెద్దపీట వేస్తున్న చంద్రబాబు ప్రభుత్వం టిడ్కో ఇళ్ళు మంజూరు చేయడంతో.. చాలా సంతోషించాం. ఇళ్ళు కట్టించారు కానీ అలాట్ చేయలేదు. ఆర్థికంగా అవస్థలు పడుతూ.. బడుగలు కట్టుకుంటూ ఇబ్బంది పడ్డాం. మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబు రావడంతోనే ఈ రోజు మా ఇంట్లో గృహ ప్రవేశం చేసుకోగలిగాం. ఎన్ని జన్మలెత్తినా ప్రభుత్వ రుణం తీర్చుకోలేము. మా కంటూ ఒక స్థిరాస్తి అందింది. ఇక మా కష్టాలు తీరినట్లే.

**ఎస్. సుబ్బమ్మ, రామాంజనేయ పురం, కడప.**

### అన్ని ప్రభుత్వ పథకాలు అందుకుంటున్నాం..



మా కుటుంబం ప్రభుత్వం అమలు చేసిన అన్ని సంక్షేమ పథకాలను అందుకుంటోంది. మా అక్కకు ప్రభుత్వం ద్వారా టిడ్కో ఇల్లు సొంతం అయింది. గత ప్రభుత్వంలో రావాల్సిన ఇళ్ళు.. అప్పటి ప్రభుత్వం పట్టించుకోక పోవడంతో ఇంత కాలం పట్టింది. మహిళల పక్షపతిగా చంద్రబాబు నాయుడు ప్రజల అభిమానాన్ని చూరగొన్నారు. మహిళలందరికీ అన్ని రకాల ప్రభుత్వ లబ్ది చేకూరుతోంది. మరో పదేళ్ల ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలి.

**రుక్సానా బేగం, శివానంద పురం, కడప.**

### సంక్షేమ నీడలో బతుకుతున్నాం...



మా కుటుంబం అంతా ప్రభుత్వ సంక్షేమ గొడుగు క్రింద సంతోషంగా ఉంది. మేము ఎప్పటికీ సొంతింటి కల సాకారం చేసుకోలేమో అనే భ్రమలో వుండేవారం. చంద్రబాబు మళ్లీ సీఎం అయ్యాక.. ఆ కల నెరవేరింది. మా కుటుంబానికి అన్ని రకాల సంక్షేమ ఫలాలు అందుతున్నాయి. మా కుటుంబం మొత్తం.. ప్రభుత్వ సంక్షేమ పథకాల నీడలో చల్లగా ఉంది. టిడ్కో కాలనీలో అన్ని రకాల మోలిక సదుపాయలను కల్పించిన ప్రభుత్వం పేద ప్రజలను అన్ని వేళలా అదుకుంటోంది. భవిష్యత్తులో టిడ్కో కాలనీలు అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షిస్తున్నాం.

**తులసి, నాగరాజుపేట, కడప.**

## రాష్ట్ర బడ్జెట్లో రాజంపేట నియోజకవర్గానికి 300 కోట్ల కేటాయింపు

### టిడిపి అసెంబ్లీ ఇన్చార్జ్ జగన్ మోహన్ రాజు వెల్లడి



పి4 సమావేశంలో మాట్లాడుతున్న జగన్మోహన్ రాజు



సంక్షేమ విద్య కార్యదర్శికి ప్రశంసా పత్రం అందజేస్తున్న సబ్ కలెక్టర్ భావన, చమర్తి

రాజంపేట, మార్చి30 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పి4 పథకం ద్వారా రాజంపేట నియోజకవర్గం అభివృద్ధికి పెద్దపీట వేశారని బడ్జెట్లో 300 కోట్ల నిధులు కేటాయించారని అసెంబ్లీ ఇన్చార్జి జగన్మోహన్రాజు వెల్లడించారు. ఈ నిధులతో రాజంపేటలో మోలికవసతుల కల్పన,గ్రామీణ అభివృద్ధి,సంక్షేమానికి చర్యలు తీసుకుంటామన్నారు. సోమవారం స్థానిక ఎబి చంద్రారెడ్డి కళ్యాణ మండపంలో నిర్వహించిన పీ4 పథకం అమలు చైర్మన్ ,రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ఎస్ భావనతో కలిసి కన్వీనర్ గా జగన్ మోహన్ రాజు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేటకు 106 కోట్లు,సుండుపల్లికి 53 కోట్లు,వీరబల్లి కి 41 కోట్లు,నందలూరుకు 35 కోట్లు,సిద్ధవట కి 34 కోట్లు,ఒంటిమిట్టకి 31 కోట్లు కేటాయించారన్నారు.ఈ నిధులు మోలిక వసతుల అభివృద్ధి, గ్రామీణ ప్రగతి, సంక్షేమ పథకాల అమలుకు వినియోగిస్తామన్నారు. ఈ కేటాయింపు రాజంపేట ప్రాంతానికి సమగ్ర అభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు.ముఖ్యంగా రహదారుల నిర్మాణం, మరమ్మతులు, తాగు,సాగునీటి సరఫరా,సంక్షేమం అంశాలకు ప్రాధాన్యత ఇవ్వనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి సౌకర్యాలు మెరుగుపడితే ప్రజల జీవన ప్రమాణాలు పెరగడమే కాకుండా ఆర్థిక కార్యకలాపాలు కూడా వేగవంతమవుతాయన్నారు.అంతేకాకుండా గ్రామీణ అభివృద్ధి పరంగా ఈ నిధులు కీలక పాత్ర పోషించనున్నాయన్నారు.పల్లెల్లో పాఠశాలలు,ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ సదుపాయాల అభివృద్ధి, వ్యవసాయానికి మద్దతు వంటి అంశాలకు నిధులు కేటాయించనున్నారు.రైతులకు అవసరమైన సౌకర్యాలు అందుబాటులోకి రావడం ద్వారా వ్యవసాయం మరింత బలోపేతం అవుతుందన్నారు. పక్కా ప్రణాళిక, పారదర్శకతతో ఈ నిధులు వినియోగించి రాజంపేటను అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు.అంతకుముందు దివ్యాంగ శక్తి కింద నియోజకవర్గ వ్యాప్తంగా దివ్యాంగులకు సొంత ఖర్చులతో బస్సు పాసులను జగన్ మోహన్ రాజు అందజేశారు. అనంతరం సబ్ కలెక్టర్ భావనతో కలిసి రాజంపేట మండలంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంలోనూ అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను జగన్మోహన్ రాజు అందజేశారు. సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన మాట్లాడుతూ సమిష్టి భాగస్వామ్యం ద్వారా ఈ కార్యక్రమం విజయవంతం అవుతుందన్నారు. బంగారు కుటుంబాల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ అంకిత భావంతోపని చేయాలన్నారు. మార్గదర్శకులు పేదల పురోభివృద్ధికి మేమున్నామంటూ ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. జగన్ మోహన్ రాజు ఒక గ్రామాన్ని ఈ కార్యక్రమం ద్వారా దత్త తీసుకొని అభివృద్ధి చేసేందుకు ముందుకు రావడం వచ్చినందుకు సబ్ కలెక్టర్ అభినందించారు. ఈ కార్యక్రమంలో రాజంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ గన్నే సుబ్బ నరసయ్య నాయుడు, డాక్టర్ సుధాకర్,ఎంపీడీవో అమర్నాథ్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు ,సచివాలయ అధికారులు,విజన్ 2047 టీం సభ్యులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

### నిరుపేదల జీవన ప్రమాణాలను

## మెరుగు పరచడమే పిఫోర్ లక్ష్యం

### ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి



ప్రొద్దుటూరు మార్చి 30 ప్రభాతవార్త

రాష్ట్ర అభివృద్ధిని వేగవంతం చేసి నిరుపేద ప్రజల జీవన ప్రమాణాలను మెదుగుపరచడమే పిఫోర్ ప్రధాన లక్షమని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన పిఫోర్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెనుకబడిన వారిని గుర్తించి మార్గదర్శకులు చేత ఆర్థికపరంగా ఆరోగ్య విద్యా ఉపాధి కల్పన వారిలో ఉన్న నైపుణ్యాల సహాయ సహకారాలు అందించి అభివృద్ధికి దోహదపడాలని పేర్కొన్నారు. జడ్పీ సీఈవో ప్రొద్దుటూరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఓబులమ్మ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రైవేటు రంగం ప్రజలు కలిసి గ్రామీణ పట్టణ ప్రాంతాల మధ్య ఉన్న అసమానతలను తగ్గించడమే లక్ష్యమని పేర్కొన్నారు ప్రభుత్వ పథకాల అమలులో ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యం కల్పించడం కొత్త ప్రాజెక్టుల ద్వారా స్థానికులకు ఉపాధి కల్పించడం గ్రామీణ ప్రాంతాలలో మోలిక వసతులు మెరుగుపరిచే అవకాశాలను వివరించారు ముందుకు వచ్చి మార్గదర్శకులు గాని లేచిన వారిని ఈ సందర్భంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ రామాంజనేయుల మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి ఎంపీడీవో సూర్యనారాయణ రెడ్డి రాజు పాలెం ఎంపీడీవో సురేష్ బాబు డాక్టర్ ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పాలకమండలి సభ్యులు డాక్టర్ వరుణ్ కుమార్ రెడ్డి ఇతర అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

## నవనీతకృష్ణాలంకారంలో జగదభి రాముని గ్రామోత్సవం

### విశేషంగా ఆకట్టుకున్న సాంస్కృతిక నృత్యాలు: తండోపతండాలుగా పాల్గొన్న భక్తులు:

ఒంటిమిట్ట మార్చి 30 ప్రభాతవార్త

ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు సోమవారం ఉదయం నవనీత కృష్ణాలంకారంలో శ్రీ కోదండ రామస్వామి పలకపై ఆసీనులై గ్రామోత్సవంలో పురవీధుల గుండా సంచరిస్తూ పాల్గొన్న భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించడం జరిగింది. టీటీడీ పరిరక్షణలో ఆలయ పండితులు గ్రామోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించారు. ఈసందర్భంగా సీతారామస్వామి ఉత్సవ మూర్తిని నూతన వస్త్రాలతో ,వివిధ రకాల ఆభరణాలతో ,పుష్పాలతో అద్భుతంగా అలంకరించి పల్లకిలో ఆశీనులను గావించారు. గ్రామ పురవీధుల గుండా జన రంజకంగా గ్రామోత్సవం కొనసాగింది. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని యధాశక్తిగా పూలు, పండ్లు, టెంకాయ ,కర్పూరము, తాంబూలం నసంగి మొక్కుబడులు తీర్చుకున్నారు. వేదమంత్రాల, మంగళ వాయిద్యాల మధ్య, జన రంజకంగా ఉత్సవం సాగింది. నవనీత కృష్ణా లంకరణ వేషధారియై జగదభి రాముడు పల్లకిపై ఆసీనులై భక్తులకు దర్శన భాగ్యాలు నొసంగగా ఆధ్యాత్మిక భావనలు కలిగిన హృదయ స్పందనలతో తన్మయత్వంతో పరవశించిపోయి దర్శించుకున్నారు. కేరళ వాయిద్య ,నృత్య ప్రదర్శనలు, మహిళల ,చిన్నారుల కోలాటాల హరి రామ కీర్తనలు ఆధ్యాత్మిక భావనలు పెంపొందిస్తూ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కన్నుల పండుగగా నీల మేఘశ్యాముని గ్రామోత్సవం అద్భుతంగా సాగిందని చెప్పాలి. పురాణాల ప్రకారం చిన్ని కృష్ణుడు వెన్న దొంగని చెప్పాలి. యశోదమ్మ ఇంట్లోనే కాకుండా రేపల్లెలోని ప్రతి ఇంటికి వెళ్లి వెన్న దొంగతనంగా ఆరకించాడని పురాణాలు చెబుతున్నాయి. అటువంటి మధుర ఘట్టాన్ని భక్తులకు నొసంగుతూ శ్రీరామచంద్రమూర్తి నవనీత కృష్ణ అలంకారంలో వెన్న కుండ చేతబట్టి భక్తులకు దర్శనభాగ్యాలు కల్పిస్తున్నాడు. ఈ గ్రామోత్సవంలో డిప్యూటీవో ప్రశాంతి, హనుమంతయ్య,నవీన్, ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.











# కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

సిద్దవటం మార్చి 30 ప్రభాతవార్త :
కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలని బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగోతు రమేష్ నాయుడు తెలిపారు. సిద్దవటం శివారులో సోమవారం బీజేపీ సిద్దవటం మండల అధ్యక్షులు సుబ్రహ్మణ్యం అధ్యక్షతన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ మండల ప్రశిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నగోతు రమేష్ నాయుడు ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలలోని ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతుందన్నారు. ఆయా పథకాలను ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు తాము ప్రవేశ పెట్టినట్లుగా చెప్పుకుంటూ లబ్ది పొందుతున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం ప్రవేశ పెడుతున్న పథకాలను బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకెళ్లి వారిని చైతన్యవంతులుగా తీర్చి దిద్దాలన్నారు. కార్యకర్తల కోసం ఇన్సూరెన్స్ సదుపాయం కల్పిస్తోందన్నారు. మన్ కీ బాత్, మన ఊరు మన జెండా వంటి విషయాలపై అవగాహన కల్పించారు. రాష్ట్ర కార్యదర్శి బొమ్మన విజయ్ మాట్లాడుతూ బీజేపీ పార్టీ సిద్ధాంతాలు, పార్టీని మరింతగా అభివృద్ధి చెందేందుకు కార్యకర్తలు చేయాల్సిన పనులపై వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయిలోకేష్ బీజేవైఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మన విజయ్ బీజేపీ జిల్లా ఉపాధ్యక్షురాలు సునీత నారాయణ వర్మ, జిల్లా ఉపాధ్యక్షులు నరేంద్ర రాజు, రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామ్ జగదీశ్, మండల అధ్యక్షులు మంగేలి సుబ్రహ్మణ్యం, మండల ప్రధాన కార్యదర్శి కాకర్ల భాస్కర్ రెడ్డి, సీనియర్ నాయకులు అమర్నాథ్ పాల్గొన్నారు.



## డప్పు కళాకారులు, చర్మకారులకు భూమి, స్థలం ఇవ్వాలి



బద్వేలు అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త
డప్పు కళాకారులు, చర్మకారుల జీవనోపాధి మెరుగుపరచేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర నాయకులు డిమాండ్ చేశారు. కుటుంబానికి 3 సెంట్ల ఇల్లు స్థలం, 3 ఎకరాల భూమి కేటాయించాలని కోరారు. సోమవారం పట్టణంలోని పెన్షన్ కార్యాలయంలో డప్పు కళాకారుల సంఘం, చర్మకార వృత్తిదారుల సంఘం (కేవీపీఎస్ అనుబంధం) ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు. ఈ సమావేశానికి కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బండి జకరయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కరుణాకర్ మాట్లాడుతూ, కళాకారులందరికీ ఐడెంటిటీ కార్డులు, డప్పులు, డ్రెస్సులు, గజ్జలు అందించాలని, అలాగే ప్రభుత్వ పథకాల ప్రచారంలో వారికి అవకాశాలు కల్పించి ఉపాధి చూపించాలని కోరారు. చర్మకార వృత్తి పురాతనమైనదిగా, సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించినప్పటికీ ప్రస్తుతం నిర్లక్ష్యానికి గురవుతోందన్నారు. చర్మకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని, చర్మకారుల సంఘం అధ్యక్షులు శిఖామణి, దళిత నాయకులు కేశవయ్య, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాలలో విద్యా సంవత్సరం ప్రారంభం

పెండ్లిమర్రి, మార్చి 30, ప్రభాతవార్త:
పెండ్లిమర్రి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ద్వితీయ సంవత్సరం విద్యార్థుల తరగతులు ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని కళాశాల ప్రిన్సిపల్ కె.ఇందిర తెలిపారు. విద్యార్థులందరూ తప్పనిసరిగా కళాశాలకు హాజరుకావాలని తల్లిదండ్రులను కోరారు. ఏప్రిల్ నెలలో కళాశాల మొత్తం 17 రోజుల పాటు ఏప్రిల్ 1 నుంచి 24 వరకు పని చేయనుందన్నారు. 25 నుంచి మే 31 వరకు వేసవి సెలవులుగా ఇంటర్ బోర్డు ప్రకటించినట్లు వెల్లడించారు. ఏప్రిల్ నెలలో తరగతులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం అనంతరం విద్యార్థులు ఇళ్లకు వెళ్లవచ్చన్నారు. ఈ నెలకు సంబంధించిన సిలబస్ కూడా విద్యార్థులకు అందజేయబడిందని తెలిపారు. ఇక ఇంటర్ రెండు సంవత్సరాల కోర్సులో మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తుల విక్రయం ఏప్రిల్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఏప్రిల్ 6వ తేదీ నుంచి జూన్ 1 వరకు కొనసాగుతుందని ప్రిన్సిపల్ వెల్లడించారు.

## బీమా పత్రాలు అందజేత



సుండుపల్లె, మార్చి 30,ప్రభాతవార్త :
మండల పరిధిలోని రాచవాండ్లపల్లికు చెందిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డు కలిగన తెలుగుదేశం పార్టీ కార్యకర్త మంగిరా వెంకటరమణ ఏడు నెలల క్రితం ప్రమాదవశాత్తుతో మరణించగా వారి కుటుంబ సభ్యులను, అలాగే జి రెడ్డివారిపల్లి గ్రామపంచాయతీ,తొగటపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త యల్లపల్లి వారి కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ మంత్రివర్యులు నారా లోకేష్ ఆదేశానుసారం ఐదు లక్షల రూపాయల బీమా పొందిన బాధితుల కుటుంబాలను తెదేపా మండల అధ్యక్షులు రమేష్ నాయుడు పరామర్శించి వారికి బీమా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీకి మంగిరా వెంకటరమణ, యల్లపల్లె హరినాధ లు పార్టీ కష్టకాలంలో వెన్నుండే నడిచారని అలాంటి వారి అకాల మరణం టిడిపి కుటుంబానికి తీరనిలోటని వారి కుటుంబ సభ్యులకు ఆత్మస్థైర్యం నింపేందుకు ఐదు లక్షల రూపాయల బీమా ఉపయోగపడుతుందని అలాగే కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ, పార్టీ నాయకులు అండగా ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనార్ధన, ఫాజిల్, ఆకుల నాగరాజు,జొన్నల అరుణ్ కుమార్, పురం నారాయణ, కంచం చంగల్ రాయుడు, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## ఆశా కార్యకర్తల హామీలు అమలు చేయాలి : ఏఐటీయూసీ డిమాండ్

రాజంపేట, మార్చి 30 ప్రభాతవార్త
ఆశా కార్యకర్తలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలనుకూటమి ప్రభుత్వం అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ గుంటి వేణు గోపాల్ డిమాండ్ చేశారు. స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశా కార్యకర్తలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఇప్పటివరకు అమలు చేయకపోవడం శోచనీయమన్నారు. ఆశా కార్యకర్తలు గ్రామీణ ఆరోగ్య వ్యవస్థకు వెన్నెముకలాంటివారని, కరోనా వంటి క్లిష్ట సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందించిన వారిని ప్రభుత్వం విస్మరించడం అన్యాయమన్నారు. ఆశా కార్యకర్తల జీతాలను వెంటనే పెంచాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి శాశ్వతం చేయాలని, సెలవులు, భద్రత, పెన్షన్ వంటి హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఈ డిమాండ్లను అమలు చేయకపోతే, ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ ఎం. గంగాధర్, ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ యు. మరియమ్మ, జిల్లా ఉపాధ్యక్షులు కామ్రేడ్ టి. అనసూయ, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి సికిందర్ ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు లలితా, రెడ్డమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## శిక్షణా సంస్థలను పునఃప్రారంభించాలి

ఎడ్యుకేషన్ మార్చి 30 ప్రభాతవార్త :
కడప జిల్లా కేంద్రంలోని ప్రస్తుతం పనిచేయని, కడప ప్రాంతీయ శిక్షణా కేంద్రం తోపాటు ఏలూరు, శ్రీకాకుళం, కర్నూలు, గుంటూరు మరియు విశాఖపట్నం ప్రాంతీయ శిక్షణా కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ ఎం.పి.హెచ్.డబ్ల్యూ (పురుష) శిక్షణా సంస్థలకు పునఃప్రారంభించాలని ప్రగతిశీల విద్యార్థి సంఘం రాష్ట్ర కార్యదర్శి సుబ్బారాయుడు రాష్ట్ర ప్రభుత్వంను కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కడప ఏలూరు, శ్రీకాకుళం, కర్నూలు, గుంటూరు మరియు విశాఖపట్నం ప్రాంతీయ శిక్షణా కేంద్రాలలో ఉన్న ప్రభుత్వ ఎం.పి.హెచ్.డబ్ల్యూ (పురుష) శిక్షణా సంస్థలు గత పది సంవత్సరాలనుండి పునఃప్రారంబించకుండా ఆపడం జరిగిందని వారు తెలిపారు. ఈ సంస్థలలో పూర్తి అర్హత కలిగిన అధ్యాపకులు మరియు పూర్తిస్థాయి పరికరాల సౌకర్యాలు ఉన్నాయి. అయినప్పటికీ, ప్రవేశాల కేటాయింపులు పెండింగ్‌లో ఉన్నందున ప్రభుత్వం వీటికి పునఃప్రారంభ అనుమతిని మంజూరు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం 2025, 2026 విద్యా సంవత్సరానికి గాను ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 302 ప్రైవేట్ ఎం.పి.హెచ్.ఏ (పురుష) శిక్షణా సంస్థలు, సుమారు 2,220 సీట్లతో పనిచేస్తున్నాయన్నారు. ప్రభుత్వ సంస్థలలో పని చేస్తున్న సిబ్బందిని ఉపయోగించుకుని విద్యార్థులకు చదువుకోడానికి అవకాశం కల్పిస్తే ప్రభుత్వానికి మరింత వ్యయం తగ్గే అవకాశం ఉందన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రభుత్వ mpha పురుష శిక్షణ తరగతులను ప్రారంభించాలని కోరారు. ఈకార్యక్రమంలో పి ఎస్ యు నాయకులు గోపి హరి సుధీర్,రత్నపాల్ మహేష్ పాల్గొన్నారు.

## వేరువేరు మార్గాల ద్వారా బస్సు రాకపోకలు ఏర్పాటు చేయాలి

ప్రొద్దుటూరు, మార్చి 30, ప్రభాతవార్త
పట్టణంలోని పాత బస్టాండ్‌లో వేరువేరు మార్గాల ద్వారా బస్సుల రాకపోకలు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన పట్టణంలోని కొర్రపాడు రోడ్డు లో వున్న పాత బస్టాండును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన పాత బస్టాండ్‌లో ఉన్న కార్ల స్టాండును ఖాళీ చేయించి కార్లు బాడుగలకు పెట్టుకున్నవారు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశ్యంతో వారికి వేరే చోట కార్లు పెట్టుకోవటానికి స్థలం కేటాయించి సమస్యను పరిష్కరించారు. ప్రజల వినతుల మేరకు ప్రొద్దుటూరు పట్టణం కొర్రపాడు రోడ్డులో పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్యలు ఉన్నాయనే నేపథ్యంలో 3 రోజుల కిందట మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై కేవలం 2 రోజుల గడువులోనే పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బస్సులు ఒక వైపు నుండి రావడానికి ఒక వైపు నుండి పోవడానికి మార్గాలు సిద్ధంచేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి డిఈ నరసింహులు, ఆర్టీసీ డిపో మేనేజర్ గంగాధర్, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల నాగరాజు, ఇవి సుధాకర్ రెడ్డి, కడప పార్లమెంట్ అధికార ప్రతినిధి ఘంటసాల వెంకటేశ్వర్లు, పార్లమెంట్ కార్యదర్శి తలారి పుల్లయ్య, మాజీ కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి, మార్తల గురివి రెడ్డి, బచ్చల ప్రతాప్, తలారి రమేష్, రమణ, సంజీవ నగర్ నాగరాజు, పరమేష్, రవి, తిరుమలనాథ్, సాకం నాగేశ్వర్ రెడ్డి, దోడియం సుబ్బారెడ్డి, సుదర్శన్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా కృష్ణకుమార్



నూతనంగా ఎన్నికైన రాజంపేట బార్ అసోసియేషన్ కార్యవర్గం

రాజంపేట ,మార్చి 30 ప్రభాతవార్త
రాజంపేట బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నిక సోమవారం జరిగింది. బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా సింగంశెట్టి కృష్ణకుమార్ పోటీలో గెలిచారు. అలాగే ఉపాధ్యక్షుడుగా కత్తి సుబ్బరాయుడు, ప్రధాన కార్యదర్శిగా జి. సురేంద్ర, సంయుక్త కార్యదర్శిగా ఎం.గోవర్ధన్ రెడ్డి, కోశాధికారిగా సాయి కీర్తి ,స్పోర్ట్స్ కల్చరల్ సెక్రటరీగా ఎస్. మోలానా ,లైబ్రరీ విభాగం బి .శోభారాణి ,మహిళా ప్రతినిధిగా పుష్పలతలను ఎన్నుకున్నారు. ఈ మేరకు నూతన కార్యవర్గాన్ని సీనియర్ న్యాయవాదులు, బార్ అసోసియేషన్ సభ్యులు అభినందించారు.

## రిటైర్డ్ టీచర్ వెంకటేశ్వర్లు మృతి

పోరుమామిళ్ల రూరల్, మార్చి30 ప్రభాతవార్త:
పోరుమామిళ్ల పట్టణం ఉద్దికట్ట వీధికి చెందిన రిటైర్డ్ ఉపాధ్యా యుడు వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బద్వేల్ వైసీపీ అదనపు సమన్వయకర్త నల్లేరు విశ్వనాథరెడ్డి ఆయన పార్థ దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. టీచర్గా అనేక మందికి విద్యా బోధన చేసి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి మరణించడం బాధాకరమన్నారు. ఆయనతోపాటు వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## సుధాకర్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ

ముద్దనూరు,మార్చి 30, ప్రభాతవార్త :
మండల పరిధిలోని రాజుల గురవాయి పల్లె గ్రామానికి చెందిన వైయస్సార్సీపి నాయకులు చెక్ పోస్ట్ సుధాకర్ ను నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి పరామర్శించారు. ప్రమాదవశాత్తు క్రిందపడి ఇటీవల సర్జరీ అనంతరం తన నివాసంలో సోమవారం ఎమ్మెల్సీ మాట్లాడుతూ పార్టీ అండదండలు ఎప్పటికీ ఉంటాయని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈసి మెంబర్ గిరిధర్ రెడ్డి మండల వైసిపి నాయకులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత

వేంపల్లె మార్చి 30 ప్రభాతవార్త
స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ వి.సునీత దరఖాస్తుల ఆహ్వానాన్ని ఓ ప్రకటనలో వెల్లడించారు. స్థానిక కాపువీధి, రామిరెడ్డిపల్లి1, రామిరెడ్డిపల్లి2 అంగన్వాడీ కేంద్రాల్లో కార్యకర్తలు, ముతుకూరు, నందిపల్లి, కె.వడ్డిపల్లి అంగన్వాడీ కేంద్రాల్లో సహాయకురాళ్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయని, స్థానిక వివాహిత మహిళలు పదోతరగతి ఉత్తీర్ణత, జులై 1, 2026 నాటికి వయసు 21 35 ఏళ్ల కలిగి ఉండాలని, ఆయా క్యాస్ట్ కేటగిరీకి సంబంధిత పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన అభ్యర్థులు తగు ధృవీకరణ పత్రంతో తమ దరఖాస్తును ఏప్రిల్ 13వ తేదీ సాయంత్రంలోపు స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్ట్ సిడిపిఓ కార్యలయంలో సమర్పించాలని కోరారు.

## చోరీలు చేసిన కేసులో నిందితుడు అరెస్టు

బంగారు వెండి ఆభరణాలు స్వాధీనం..



వేంపల్లె మార్చి 30 ప్రభాతవార్త
వేంపల్లెలోని ఆయా ప్రాంతాల్లో చోరీలు చేసిన కేసులో మలిరెడ్డి జయప్రకాష్ రెడ్డి నిందితున్ని అరెస్టు చేసినట్లు సిఐ నర్సింహులు తెలిపారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో చోరి కేసులో పట్టుబడ్డ నిందితున్ని విలేకరుల ముందు హాజరు పరిచారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇటీవల కాలంలో పగలు, రాత్రి పూట వేంపల్లె పంచాయతీ పరిధిలోని నాయీ బ్రాహ్మణ వీధిలోని టెంకాయ చెట్టు ఎదురుగా ఉన్న చక్రాయపేట ఎంపిపి బాలకృష్ణ ఇంట్లో చోరీ చేసిన సంఘటనలో బంగారు, వెండి, రెడ్డినగర్‌లోని లక్ష్మిదేవి ఇంట్లో, పులివెందుల రోడ్డులోని తేజా శారీస్ సెంటర్‌లో చీరలు, లక్ష్మి హెయిర్ స్టైల్‌లో టివిని పులివెందులలోని కొండారెడ్డి కాలనీకి చెందిన మలిరెడ్డి జయప్రకాష్ రెడ్డి దొంగలించినట్లు తెలిపారు. దీంతో పులివెందుల డిఎస్పీ మురళి నాయక్ పర్యవేక్షణలో సిఐ నర్సింహులు, ఎస్ఐ తిరుపాల్ నాయక్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎన్టీఆర్ సర్కిల్ లో చోరీ చేసిన జయ ప్రకాష్ రెడ్డిని అరెస్టు చేసి అతని వద్ద నుండి 8 గ్రాములు, బంగారు కమ్మలు, రెండు వెండి గ్లాసులు, వెండి దీపాలును, 40 చీరలు, టివిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అలాగే బైకును కూడ సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రజలు కూడ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఊర్లకు వెళ్లే సమయంలో పోలీసులకు సమాచారం ఇస్తే వారి ఇంటి వద్ద గస్తీని పెట్టుతామని చెప్పారు. అనంతరం చోరి కేసును త్వరగా చేధించిన హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్ రెడ్డి, ఐడి పార్టీ కానిస్టేబుల్ శివ చైతన్య, ఆలీ, కిరణ్‌లను సిఐ నర్సింహులు అభినందించారు.

## కష్టపడే ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తాం

టిడిపి ఇంఛార్జ్ బిటెక్ రవి



వేంపల్లె:మార్చి 30 ప్రభాతవార్త
పార్టీ అభివృద్ధికి కష్టపడే ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తామని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బిటెక్ రవి) అన్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పులివెందులలోని టిడిపి కార్యాలయంలో కార్యకర్తలకు, నాయకులకు శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం టిడిపి వేంపల్లె పట్టణ అధ్యక్షుడు నామా వేమకుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పులివెందుల నియోజకవర్గంలో అనేక విధాల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టారని, నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ఇంఛార్జీ బిటెక్ రవి ఎనలేని కృషి చేస్తున్నారని తెలిపారు. అలాగే వేంపల్లె అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గత ప్రభుత్వ హయాంలో అసంపూర్తిగా నిలిచిపోయిన అభివృద్ధి పనులను తమ ప్రభుత్వం పూర్తి చేయనున్నట్లు వెల్లడించారు. పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి సమిష్టిగా కృషి చేస్తామని, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేస్తామని, బిటెక్ రవి నాయకత్వంలో పులివెందుల నియోజకవర్గం అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం వేగవంతంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ సన్మాన కార్యక్రమంలో వేంపల్లె టిడిపి నాయకులు క్లస్టర్ ఇంచార్జ్ మహమ్మద్, బీసీ నాయకులు దక్కారమేష్ ను ఘనంగా సత్కరించారు.

## మానవతా నెలవారి సమావేశం

సుండుపల్లె, మార్చి 30,ప్రభాతవార్త :
సుండుపల్లి మానవతా మార్చి నెలవారి సమావేశం 30 వ తేది సోమవారం సాయంత్రం ఐదు గంటలకు మండల ప్రాథమిక పాఠశాల సుండుపల్లి నందు ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమంలో దాదాపు 30 మంది సభ్యులు హాజరైనారు గత నెలలో చేసిన కార్యక్రమాలు సమీక్షించడము మరియు రాబోయే నెలలో ఏ కార్యక్రమాల చేయాలో అనే అంశాలపై చర్చించడం జరిగింది. వీలైనంత త్వరగా మన సంస్థ ఆధ్వర్యంలో ఒక చలివేంద్రం ఏర్పాటు చేయాలని కూడా తీర్మానం చేయడం జరిగింది.



## కోర్టు భవన నిర్మాణానికి మంత్రికి వినతి

నందలూరు, మార్చి 30 ప్రభాతవార్త:
మండలంలోని 123 సంవత్సరాల చరిత్ర కలిగిన నందలూరు కోర్టు నూతన భవన నిర్మాణానికి సహకరించాలని స్థానిక న్యాయవాది వి. వినయ్ కుమార్ మంత్రి సవితమ్మను కోరారు. ఒంటిమిట్ట బ్రహ్మోత్సవాల సందర్భంగా కడపకు విచ్చేసిన మంత్రిని సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం కడప పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జి భూపేష్ ను కూడా న్యాయవాది కలిశారు.

## గ్రామీణ పేదల అసైన్డ్ భూముల రక్షణ ప్రభుత్వ తక్షణ కర్తవ్యం..

బ్రహ్మంగారిమఠం మార్చి 30 ప్రభాతవార్త
మండల కేంద్రం నాలుగు రోడ్ల కూడలి నుండి ప్రదర్శనగా వెళ్లి రెవెన్యూ తహశీల్దార్ కార్యాలయం ఎదుట సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం సంయుక్తంగా భూ సమస్యలపై మహా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ భూ సమస్యలపై దృఢమైన విశ్వాసంతో ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు. గ్రామీణ పేదల భూముల రక్షణ ప్రభుత్వ తక్షణ కర్తవంగా నేడు ముందుకు వచ్చిందన్నారు. గ్రామీణ ధనిక పెత్తందారులు ల్యాండ్ మాఫియాలుగా మారి పేదల భూములు కబ్జాలు చేస్తూ శాంతిభద్రల సమస్యలు సృష్టిస్తున్నారని అటువంటి అరాచకాలకు పాల్పడుతున్న వారి ఆగడాలపై అధికారులు అడ్డుకట్ట వెయ్యాలన్నారు. గ్రామీణ పేదల జీవనోపాధికి ముప్పు కలిగిస్తున్న పెత్తందారులపై కఠినమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు జి.శివకుమార్ మాట్లాడుతూ బ్రహ్మంగారిమఠం మండలంలోని ప్రభుత్వ భూమిని ప్రతి కుటుంబానికి పంపిణీ చేయాలని, 2006, 2007 అసైన్మెంట్ లబ్ధిదారులకు భూమి సర్వే చేసి భూమి హద్దులు చూపించాలని డిమాండ్ చేశారు. కోర్టులో వ్యాజ్యం నడుస్తున్న భూములు, స్థలాలపై అక్రమంగా ఆన్లైన్ చేసే అధికారులపై చర్యలు చేపట్టాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు హరి, గోవిందు, ఉపాధ్యక్షులు గండి సునీల్ కుమార్, సుబ్బమ్మ సహాయ కార్యదర్శులు నాగరాజు నరసింహ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షు లు రాహుల్, అజయ్ తదితరులు మాట్లాడారు. బ్రహ్మంగారిమఠం మండలంలోని సుమారు 20 గ్రామల ప్రజలు మహాధర్నాలో పాల్గొన్నారు.



## అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

సిద్దవటం మార్చి 30 ప్రభాతవార్త :
మండలంలోని సిద్దవటం, భాకరాపేట ఐసిడిఎస్ సెక్టారులోని 4 అంగన్వాడీ సహాయకురాలు పోస్టులకు దరఖాస్తులు చేసుకోవాలని కడప అర్బన్ ఐసిడిఎస్ సిడిపిఓ శోభారాణి సూచించారు.సిద్దవటం పోలీస్ స్టేషన్ సమీపం వద్ద ఉన్న ఒకటో వార్డు ఓసి భాకరాపేట బీసీ ఏ మాధవరం1 బి సి బి, మహబూబ్నగర్ ఈ డబ్ల్యూఎస్, కేంద్రాలలో ఈ ఖాళీలు ఉన్నాయన్నారు. అర్హులైన అభ్యర్థులు తమ దరఖాస్తులను ఏప్రిల్ 13వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు ఐసిడీఎస్ కార్యాలయంలో సమర్పించాలని సీడీపీవో తెలిపారు.

## కొనసాగుతున్న శివోహం అన్నప్రసాదం

ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త :
ప్రొద్దుటూరు పట్టణ నడిబొడ్డున ఉన్న అగస్తీశ్వరాలయంలో శివోహం అన్నప్రసాద సేవా సంఘం సేవలు యధాతథంగా కొనసాగుతాయని సంఘం అధ్యక్షులు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి తెలిపారు. స్థానిక ఆగస్త్యేశ్వర స్వామి దేవస్థానం ఆవరణంలో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించే అన్నప్రసాద సేవలో భాగంగా ఈ సోమవారం శివోహం అన్నప్రసాద సేవా సంఘం సభ్యుల సహకారంతో దాదాపు 600 మందికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ సందర్భంగా శివోహం అన్న ప్రసాద సేవా సంఘం చైర్మన్ రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి సోమవారం ఆగస్తేశ్వరుని కృపతో అన్నప్రసాద సేవ కార్యక్రమాన్ని నిరంతరాయంగా కొనసాగిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శివోహం ప్రతినిధులు ఎం సూర్యనారాయణ రెడ్డి, ఎంవి నారాయణ, లింగారెడ్డి, లక్కిరెడ్డి ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అన్నప్రసాద సేవలో శివోహం కమిటీ సభ్యులు

ముఖ్యమంత్రి గారూ!

## రాష్ట్రాన్ని అప్పుల కుప్ప చేయడం భావ్యమా?

వేంపల్లి:మార్చి 30 ప్రభాతవార్త
చంద్రబాబు ప్రభుత్వం అమరావతి పేరు చెప్పి రాష్ట్రాన్ని అప్పుల కుప్పచేయడం ఏ మాత్రం భావ్యం కాదని రాజ్యసభ మాజీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. సోమవారం వేంపల్లి లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ అక్షింతలు వేసిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక క్రమశిక్షణ లేదని,రాష్ట్రానికి ఆర్థిక స్థిరత్వం లేదని,రాష్ట్ర భవిష్యత్తు అంధకార బంధురమని 2024 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కాగ్ నివేదిక వ్యాఖ్యానించడం జరిగింది. ఇప్పటికే అటు ప్రత్యక్ష అప్పులు ఇటు పరోక్ష అప్పులతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకు పోయింది. ఈ నేపథ్యంలో గోరుచుట్టు మీద రోకటి పోటులా రాజధాని అమరావతి నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు, ఆసియా అభివృద్ధి బ్యాంకు నుంచి 29 వేల కోట్ల రూపాయలు, హడ్కో నుంచి 11 వేల కోట్ల రూపాయలు, జర్మనీకి చెందిన రీసీ బ్యాంకు నుండి 5వేల కోట్ల రూపాయలు,నాబార్డ్ నుండి పదివేల కోట్ల రూపాయలు,ఎన్ ఏ బి ఎఫ్ ఐడి బ్యాంకు నుండి 7000 కోట్ల రూపాయలు, APPFC నుండి 1500 కోట్ల రూపాయలు,మొత్తం కలిసి 63500 కోట్ల రూపాయలు అప్పు చేయడం గర్హ నీయమని తులసిరెడ్డి ఆవేదన వెలుబుచ్చారు. పదేపదే డబుల్ ఇంజన్ పాట పాడుతున్న చంద్రబాబు ప్రభుత్వం కేంద్రం నుండి చట్టప్రకారంగా రావలసిన గ్రాంట్ ను ఎందుకు తెప్పించలేకపోతున్నారని తులసి రెడ్డి నిలదీశారు. బిజెపి మోసగారితనం,టిడిపి చేతకానితనానికి ఇది ప్రత్యక్ష నిదర్శనం అన్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐపి పెట్టిందా అని తులసిరెడ్డి ఎద్దేవా చేశారు. కేవలం రాజధాని డిజైన్ల తయారు చేసేందుకు 402 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం గర్హ నీయం. రాజధాని విషయంలో అటు వైకాపా పార్టీ, ఇటు తెలుగుదేశం పార్టీ దొందు దొందే అని తులసి రెడ్డి అన్నారు. మూడు ముక్కలాటతో వైకాపా ప్రభుత్వం రాష్ట్రానికి అన్యాయం చేయగా, అరచేతిలో వైకుంఠం చూపిస్తూ చంద్రబాబు కాలం గడుపుతున్నాడని తులసి రెడ్డి అన్నారు. ఇప్పటికైనా రాజధాని కోసం అప్పు తేవడం మానుకొని, కేంద్ర ప్రభుత్వం నుండి చట్ట ప్రకారంగా గ్రాంట్ తెప్పించి వీలైనంత త్వరలో రాజధాని అమరావతిని నిర్మించాలని తులసి రెడ్డి ప్రభుత్వానికి సూచించారు.



## శ్రీనిత్యపూజస్వామి హుండీ లెక్కింపు

సిద్దవటం మార్చి 30 ప్రభాతవార్త
మండలం వంతాటిపల్లి గ్రామం లంకమల్ల అభయ అరణ్యంలో వెలసిన శ్రీ నిత్య పూజ స్వామి,సంబంధించి ఈ రోజు హుండీలను లెక్కించగా 1,09,515 ఆదాయం వచ్చింది. ఆలాగే వెండి వస్తువులు 19 గ్రాములు, బంగారము 4గ్రాములు వచ్చినది. ఈ ఆదాయం 16.02.2026 నుండి 30 03.2026 వరకుఈ కార్యక్రమం లో దేవాదాయ ధర్మ దాయశాఖ రాజంపేట ఇన్స్పెక్టర్ జనార్ధన్, ఆలయ చైర్మన్ రాజేంద్ర ప్రసాద్, యాదవ్ ఆలయ కార్యనిర్వహణాధికారి ఏ. శ్రీధర్,ఆలయ సిబ్బంది చంద్ర,అర్చకులు సుబ్రమణ్యం శర్మ,వంతాటి పల్లి గ్రామ ప్రజలు,భక్తులు పాల్గొన్నారు.



**CHANGE OF SURNAME**
I, **MOWLOODIN SHABINA** (Old Surname), W/o. LATE **DARA BABU RAJKUMAR**. Residing at 43/113-6, Prakash Nagar, Near Teja School, Kadapa, A.P. 516004. I have changed my surname to **MOWLUDDIN SHABINA** (New Surname)

## వ్యతిరేక దిశలో వాహనాన్ని నడిపిన వ్యక్తి అరెస్ట్



**మైదుకూరు, మార్చి 30, ప్రభాతవార్త:**
కడప జిల్లా మైదుకూరు జాతీయ రహదారి 40(కర్నూల్ కడప) రోడ్డులో వ్యతిరేక దిశలో వాహనాన్ని నడిపి మనిషి చనిపోవడానికి కారణం అయిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేయడం జరిగింది.పాల ట్యాంకర్ ధర్మవరము నుండి మైదుకూరు లోని అమృత మిల్క్ డైరీకి పాలు తోలుతూ ఉన్న క్రమములో 25.03.2026 వ తేదిన పాలు అమృత మిల్క్ డైరి నందు దించి మరలా ధర్మవరానికి వెళ్తున్న క్రమములో సుమారు 02.30 గంటల సమయములో ముద్దాయి షేక్ మస్తాన్(58 సం), తండ్రి: లేట్ మోలాలి, ప్రకాశం జిల్లా దర్శి టౌను అద్దంకి రోడ్డు ఎస్టీ కాలని చెందిన వ్యక్తి పాల ట్యాంకర్ ను నడుపుతూ నిర్లక్ష్యం తో వ్యతిరేక దిశలో ట్యాంకర్ ను నడిపి ప్రమాదం జరగడంతో మోటర్ సైకిల్ పైన వస్తున్న దువ్వూరు కు చెందిన భాను ప్రకాష్ చనిపోడానికి, గంగా ప్రసాద్ గాయపడటానికి కారణము అయినాడు కాబట్టి అతనిని మైదుకూరు పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ కె. రమణారెడ్డి ఆధ్వర్యంలో కర్నూల్ రహదారి శ్రీనగర్ దగ్గర అరెస్ట్ చేసి కోర్టు ముందు హాజరు పరిచారు.జాతీయ రహదారి మరియు ఇతర రోడ్డులలో వ్యతిరేక దిశలో వాహనాలను నడిపి ప్రమాదాలకు కారణం అయితే వారిపై మర్డర్ కేసుతో సమానమైన సెక్షన్ను పెట్టి, అరెస్టు చేసి, ప్రమాదాలకు కారణం అయిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని మైదుకూరు అర్బన్ సిఐ కె.రమణా రెడ్డి మీడియాకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చిరంజీవి, పోలీసులు పాల్గొన్నారు.

## నిర్ణీత సమయంలో సమస్యలను పరిష్కరించాలి



**దువ్వూరు, మార్చి 30, ప్రభాతవార్త:**
ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చే వివిధ రకాల సమస్యలను నిర్ణీత సమయంలోగా వాటిని పరిష్కరించాలని మండల తహసిల్దార్ సంజీవరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా రీ సర్వే జరిగిన గ్రామాలలో తమ భూములు తక్కువ కొలతలు వేశారని, ఆన్ లైన్ చేయలేదని వారిని సరి చేయాలని ఎక్కువ మంది రైతులు వినతి పత్రాలు అందజేశారు. అలాగే మరికొందరు తమ పొలాల వద్దకు రస్తా లేదని రస్తాలు ఏర్పాటు చేయాలని కోరారు. అనంతరం ఈ సమస్యలపై ఆయన మాట్లాడుతూ సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆలస్యమైతే వారిపై ప్రభుత్వ నిబంధనల మేరకు కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ శివకుమార్, ఏపీఓ లక్ష్మి నారాయణ, ఐసిడిఎస్ సూపర్వైజర్ లు వర లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సహకార పరపతి సంఘం ద్వారా రైతులకు రుణాలు



**రాజుపాళెం, మార్చి 30, ప్రభాతవార్త:**
మండల పరిధిలోని రైతులకు పీ.టంగుటూరు సహకార పరపతి సంఘం నందు రైతు నేస్తం, దీర్ఘకాలిక రుణాలను అందించనున్నట్లు సహకార పరపతి సంఘం చైర్మన్ మానికింది భాష తెలిపారు. ఈ అవకాశం రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సోమవారం సహకార పరపతి సంఘం నందు సంఘం యొక్క డైరెక్టర్లు, రైతులు అధికారులతో చైర్మన్ సమావేశం నిర్వహించి రైతుల అవసరానుగుణంగా అందించు పలు రకాల సేవలను వినియోగించుకొని లబ్ధి పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి, గోపాల్, శ్రీనివాసులు రెడ్డి, జగన్మోహన్ రెడ్డి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు ప్రజా వేదిక కార్యక్రమం

**కలసపాడు, మార్చి 30 ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ఉన్న ఎంపీడీవో కార్యాలయం నందు మార్చి 31 న అనగా మంగళవారం ఉదయం 10 గంటలకు ప్రజా వేదిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎంపీడీవో మహబూబ్ బి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని 13పంచాయతీలలోమహాత్మా గాంధీ జాతీయగ్రామీణఉపాధి హామీ పథకం అమలులో భాగంగా 01.04.2004 నుండి 31.03.2026 వరకు జరిగిన పనులపై 19వ విడత సామాజిక తనిఖీ నిర్వహించారు. ఈ సామాజిక తనిఖీల సందర్భంగా గుర్తించిన అంశాలపై ప్రజలు, ప్రజాప్రతినిధులు మరియు సంబంధిత అధికారులతో చర్చించుటకు అవకాశం ఉంటుందని ఎంపీడీవో తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో ఉన్న ప్రజలు, ఉపాధి కూలీలు, మెట్లు మండల స్థాయి, గ్రామస్థాయి అధికారులు అందరూ పాల్గొని విజయవంతం చేయవలసిందిగా ఎంపీడీవో మహబూబ్ బి తెలిపారు.

## నిరుపేద కుటుంబానికి అండగా 'పీ4 మార్గదర్శి' ఉమాదేవి

**పులివెందుల ,మార్చి 30, ప్రభాత వార్త :**
నియోజకవర్గంలో నిరుపేద కుటుంబానికి అండగా నిలిచి, వారిని 'బంగారు కుటుంబం'గా తీర్చిదిద్దే బాధ్యత తీసుకున్న భూమిరెడ్డి ఉమాదేవిని మంత్రి సవిత అభినందించారు. కడపలో నిర్వహించిన (మార్గదర్శి బంగారు కుటుంబాలు 1020 – స్వర్ణాంధ్ర 2047 కార్యక్రమంలో ఈ ఘటన ప్రాధాన్యత పొందింది. పులివెందుల మండలం కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని మోతునూతల పల్లికి చెందిన రెడ్డిబోయిన గంగాధర్ ఆకస్మిక మరణంతో ఆ కుటుంబం తీవ్ర విషాదంలోకి, ఆర్థిక కష్టాల్లోకి నెట్టబడింది. ఆయన భార్య సౌజన్య మరియు పిల్లలు దిక్కుతోచని స్థితిలో ఉండగా, ఈ విషయాన్ని తెలుసుకున్న ఉమాదేవి వెంటనే స్పందిం చారు.రాష్ట్ర ప్రభు త్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పీ4 (శి4) మార్గదర్శి కార్యక్రమంలో భాగంగా, ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, పిల్లల చదువుకు ఎటువంటి ఆటంకం కలగకుండా పూర్తి బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా ఉమాదేవి సేవలను గుర్తించిన మంత్రి సవిత ప్రశంసా పత్రాన్ని అందజేశారు. అనంతరం ఉమాదేవి మాట్లాడుతూ,"దేశంలోనే ఎక్కడా లేని విధంగా జీరో పావర్టీ లక్ష్యంతో ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన పీ4 విధానం పేదల జీవితాలను మార్చుతోంది. కూటమి ప్రభుత్వం లక్ష్యం కేవలం సంక్షేమం మాత్రమే కాకుండా, ప్రతి పేద కుటుంబాన్ని ఆర్థికంగా బలోపేతం చేసి 'బంగారు కుటుంబం'గా తీర్చిదిద్దడమే" అని తెలిపారు.

## ఆయా పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**పులివెందుల, మార్చి 30, ప్రభాత వార్త :**
పులివెందుల నియోజకవర్గ పరిధిలోని వివిధ మండలాల గ్రామీణ ప్రాంతాల్లో ఖాళీగా ఉన్న అంగన్వాడీ ఆయా పోస్టుల భర్తీకి అర్హులైన మహిళలు దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ శోభారాణి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎర్రగుడిపల్లె, లింగాల మండలంలోని ఇప్పట్ల, అక్కుల గారి పల్లె, తొండూరు మండలం మల్లెల, టి.తుమ్మలపల్లె, ఎనగనూరు అంగన్వాడీ కేంద్రం2, సింహాద్రిపురం మండలంలోని హిమకుంట్ల, బిదనంచెర్ల తదితర ప్రాంతాల్లో ఆయా పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెల్లడించారు. అలాగే సింహాద్రిపురం మండలం కాంబల్లెలో ఒక అంగన్వాడీ టీచర్ పోస్టు కూడా ఖాళీగా ఉందన్నారు.అర్హులైన అభ్యర్థులు ఏప్రిల్ 13వ తేదీ లోపు దరఖాస్తులు సమర్పించాలని, పులివెందులలోని ఐసిడిఎస్ కార్యాలయంలో అప్లికేషన్ ఫారాలు అందుబా టులో ఉంటాయని తెలిపారు.దరఖాస్తు చేసిన అభ్యర్థులకు ఏప్రిల్ 23, 2026న రెవెన్యూ డివిజన్ ఆర్డీవో కార్యాల యంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.అర్హత కలిగిన మహిళలు ఈ అవకాశాన్ని వినియోగించుకుని దరఖాస్తు చేసుకోవాలని సిడిపిఓ శోభారాణి కోరారు.

## గ్యాస్ కొరత లేదు



**ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 30 ప్రభాత వార్త**
గ్యాస్ కొరత ఎక్కడా లేదు అని జనసేన పార్టీ నాయకులు మాదాసు మురళి పేర్కొన్నారు. స్థానిక నందిని క్లాత్ మార్కెట్ లో గల జనసేన పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గాని జిల్లాలో గాని నియోజకవర్గంలో గాని ఎక్కడే గాని గ్యాస్ కొరత లేదన్నారు. ఇది కేవలం వైస్సార్సీపీ పార్టీ నాయకుల సృష్టించిన వద్దంతులేనన్నారు. ఇటువంటి వద్దంతులను నమ్మకండి అని ఆయన తెలిపారు. గ్యాస్ ఏజెన్సీలు పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా గ్యాస్ కొరత ఉందని అధిక మొత్తం చెల్లిస్తే గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తామని తెలిపితే మా దృష్టికి తీసుకస్తే మాపై నాయకులు అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఆ ఏజెన్సీలపై చట్టపరమైన కేసులు నమోదు చేసి వారి ఏజెన్సీని కూడా రద్దు చేయిస్థామన్నారు. గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులకు కూడా తెలియజేస్తున్నాం నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించి వినియోగదారులకు అధిక మొత్తంలో వసూలు చేసినట్లు మాకు తెలిసినచో మీ ఏజెన్సీలపై ఎటువంటి చర్యలు తీసుకోవడానికి వెనుకాలబోమని జనసేన పార్టీ తరపున హెచ్చరిస్తున్నాం అన్నారు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు,మీ యొక్క సోషల్ మీడియా లేని కొరతను ఉన్నట్లు సృష్టించి ప్రజలను అయోమయంలో పడేందుకు ప్రయత్నం చేస్తున్నారని వారు నిజాలు గ్రహించిన రోజు రాబోవు ఎలక్షన్లలో మీ పార్టీని సింగల్ డిజిట్ కే పరిమితం చేస్తారన్నారు. అల్లం చంద్రశేఖర్ మాట్లాడుతూ గ్యాస్ కొరత ఎక్కడ ఏర్పడుతుందోనని ప్రజలు కొన్ని వార్తలు వస్తున్నా వద్దంతులు నమ్మి సిలిండర్లు బుక్ చేసుకుంటారని కానీ అటువంటి వద్దాంతులు నమ్మకని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జనసేన పార్టీ సైనికులు గంగాధర్, శ్రీహరి, నాగరాజు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారుడు మృతి





**పులివెందుల, మార్చి 30 , ప్రభాతవార్త :**
పులివెందుల మండల పరిధిలోని ఎర్రిపల్లె గ్రామ సమీపంలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో హరిచంద్ర (46) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పట్టణంలోని అహోబిలాపు రానికి చెందిన వెంకటరమణ కుమారుడు హరిచంద్ర ద్విచక్ర వాహనంపై ముత్తుకూరు గ్రామానికి వెళ్తుండగా, ఎర్రిపల్లె సమీపంలో గుర్తు తెలియని వాహనం హరిచంద్ర ప్రయాణి స్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొందని ఈ ప్రమాదంలో హరిచంద్ర తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందాడని తెలిపారు .మృతుడు జేసీబీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబానికి పెద్దదిక్కు కోల్పోవడంతో భార్యా పిల్లలు, బంధువులు తీవ్ర విషాదంలో మునిగిపో యారు. ప్రమాదం జరిగిన వెంటనే గ్రామస్థులు పోలీస్ లకు సమాచారం ఇవ్వడంతో ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటన పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## కేసీ కాలువలో పెరిగిన నీటిమట్టం

**దువ్వూరు, మార్చి 30, ప్రభాతవార్త:**
కడప జిల్లాకు ప్రధాన నీటి వనరు అయిన కేసీ కాలువలో సోమవారం నీటిమట్టం పెరిగింది. గతంలో మైదుకూరు కాలువకు కేవలం 250 క్యూసెక్కుల నీరు వస్తుండగా సోమవారం 450 క్యూసెక్కుల నీరు వస్తుంది. దీంతో దువ్వూరు వద్ద కేసీ కాలువలో 4 అడుగుల పైన నీరు ప్రవహిస్తోంది. కేసీ కాలువ కింద రబీ సీజన్ లో వరి, మొక్కజొన్న, మినుము, కొర్ర వంటి పంటలను సాగు చేశారు. గతంలో ప్రభుత్వం మార్చి 35 వరకే నీరు విడుదల చేస్తామని ప్రకటించారు. అయితే రైతులకు ఇంకా 15 రోజులు నీరు అవసరం ఉన్నందున ఈ విషయాన్ని మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఇరువురు ఎమ్మెల్యేలు జిల్లా కలెక్టర్ తోను, అలాగే కేసి కాలువ అధికారులతో చర్చించి నీటి మట్టం పెంచాలని ఆదేశించారు. దీంతో కర్నూలు జిల్లాలోని ఎస్. ఆర్.పీ.సి ఎస్కేప్ ఛానల్ ద్వారా కొంత నీటిని, అలాగే మైలవరం జలాశయం నుండి కొంత నీటిని తీసుకుని కుందు నదిలోని రాజోలి వద్దకు తరలించారు. అక్కడి నుండి సోమవారం మైదుకూరు కాలువకు 450 క్యూసెక్కులు, చాపాడు కాలువకు 170క్యూసెక్కుల నీటిని వదిలారు. దీంతో రెండు కాలువల కింద సాగు చేసిన వరి పంటకు ఉపయోగకరంగా ఉంటుంది. ఈ నీరు ఏప్రిల్ 15వ తేదీ వరకు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు కేసీ అధికారులు తెలిపారు. సోమవారం కుందూ నదిలోని రాజోలి వద్ద కేసీ కాలువ నీటి ప్రవాహాన్ని డిఈ పుల్లయ్య, ఏ ఈ జమాల్ వల్లి, సిబ్బంది పరిశీలించారు.



# మాకు నీళ్లు ఇచ్చి పుణ్యం కట్టుకోండి

**రాయచోటి మార్చి 30 ప్రభాతవార్త**
మాకు నీళ్లు ఇచ్చి పుణ్యం కట్టుకోండి మహాప్రభువు అని రాయచోటి మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డిని రాయచోటి పట్టణ మహిళలు కోరారు. వివరాలలోకి వెళ్తే: అన్నమయ్య జిల్లా రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని అప్స మసీదు వీధిలో నివసిస్తున్న మైనార్టీ మహిళలు ఈరోజు మధ్యాహ్నం మున్సిపల్ కార్యాలయానికి వచ్చి మాకు గత వారం పది రోజుల నుంచి నీరు లేక విలపిస్తున్నామని మాకు వెంటనే నీరు సరఫరా చేయించాలని వారు మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డిని కోరారు. ఆయన వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఈ విషయమై ఆదేశించడం జరిగింది. అక్కడ పని చేస్తున్నటువంటి మున్సిపల్ సిబ్బంది సార్ ఆ వీధిలో పైపు యొక్క వాలు చెడిపోవడం వలన నీరు సరఫరా చేయడానికి వీలు కాలేదని తెలపడంతో ఆ వాలును సాయంకాలం లోపల తెచ్చి మరమ్మత్తులు చేసి వారికి నీటి కొరత లేకుండా చేసే బాధ్యత నీవు తీసుకోవాలని సంబంధిత మున్సిపల్ సిబ్బందిని ఆదేశించాడు. మాకు సాయంకాలం వరకు నీళ్లు లేకుండా ఎలా ఉండాలని మున్సిపల్ కమిషనర్ ను అడుగగా ఆయన వెంటనే ఒక నీళ్ల ట్యాంకర్ ను అక్కడికి పంపి వారిని సంతృప్తి పరచాడు. ఈ కార్యక్రమంలో ప్రముఖ మైనార్టీ నాయకుడు నజురుల్లా ఖాన్ మరియు అప్సా మసీదు వీధుల్లోని మహిళలు పాల్గొన్నారు.

## రాయలసీమ అభివృద్ధిని విస్మరించిన కూటమి ప్రభుత్వం : ఎంపీ

**పులివెందుల, మార్చి 30 , ప్రభాతవార్త :**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉత్తరాంధ్రతో పాటు రాయలసీమ ప్రాంత అభివృద్ధిని పూర్తిగా నిరక్ష్యం చేస్తున్నారని కడప ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి విమర్శించారు. పట్టణంలోని భాకరపురంలో ఉన్న తన నివాసంలో సోమవారం నిర్వహించిన ప్రజా దర్బార్ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారంలో ఘోరంగా విఫలమైందన్నారు. ఎన్నికల సమయంలో కర్నూలుకు హైకోర్టు బెంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చి రెండు సంవత్సరాలు గడిచినా ఇప్పటికీ ఆ దిశగా ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అధికారంలోకి వచ్చి 20 నెలలు పూర్తవుతున్నప్పటికీ రైతులు, సామాన్య ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం ఒక్క హామీని కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని అవినాష్ రెడ్డి ఆరోపించారు. ఈ పరిస్థితికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం ప్రజల సమస్యలను విన్న ఆయన, వాటి పరిష్కారం కోసం తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## హనుమంత వాహనంపై ధనుర్బాణాలంకరణ శోభితుడు గ్రామోత్సవం

**ఒంటిమిట్ట మార్చి.30. (ప్రభాతవార్త)**
ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా నాలుగవ రోజు సోమవారం రాత్రి జగదభిరాముని గ్రామోత్సవం కన్నుల పండుగ సాగింది. ఈ సందర్భంగా అర్చకులు శ్రీ సీతారామ లక్ష్మణ ఉత్సవ మూర్తులను పట్టు పీతాంబరాలతో, ఆభరణాలతో పుష్పాలతో అలంకారప్రాయంగా పల్లకిపై అలంకరించి హనుమంత వాహనంపై ఆశనులను గావించి ఏకశిలా నగరం పురవీధుల గుండా గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. మహిళల, చిన్నారుల కోలాటాల ,రామ కీర్తనల, మంగళ వాయిద్యాల ,కేరళ వాయిద్య ,నృత్య ప్రదర్శన నడుమ అత్యంత కోలాహలంగా కమనీయంగా ఉత్సవం సాగింది. ఈ గ్రామోత్సవంలో పుర ప్రజలే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి యధాశక్తిగా తమ మొక్కులు తీర్చుకున్నారు. ధనుర్బాణాలంకరణ వేషధారియై సతీ సోదర సమేతంగా శ్రీరామచంద్రమూర్తి హనుమంతు వాహనంపై కొలువుదిరి ఉత్సవంలో ఉన్న భక్తులకు దర్శన భాగ్యాలు కల్పించారు. దివ్య మంగళ ముగ్ధ మనోహర రూపములో ఉన్న శ్రీరామచంద్రమూర్తిని తనివి తీరా సందర్శించి తన్మయత్వంలో ముద్దులయ్యారు. ఈ ఉత్సవంలో ఆధ్యాత్మిక నృత్య ప్రదర్శనలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్వామివారి గ్రామోత్సవం జన రంజకంగా కొనసాగింది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి గ్రామోత్సవాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగింది. కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ జేఈవో ప్రశాంతి, హనుమంతయ్య, నవీన్ పాల్గొన్నారు.





## పశుసంవర్ధకానికి ఊతం - కొటాలలో మెగా పశువైద్య శిబిరం






**పీలేరు, మార్చి 30 ప్రభాతవార్త:**
నియోజకవర్గంలోని కలికిరిలో వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశుసంవర్ధక శాఖ సహకారంతో సోమవారం కొటాల గ్రామంలో మెగా ఉచిత పశువైద్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో పశుసంవర్ధకానికి ప్రోత్సాహం అందించడంతో పాటు, రైతుల పశువుల ఆరోగ్య పరిరక్షణ లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలికిరి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మాలతి మాట్లాడుతూ, పశుసంపద రైతుల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమైన వనరని తెలిపారు. పశువుల ఆరోగ్య సంరక్షణ ద్వారా పాలు, పశువుల ఉత్పత్తులు పెరిగి రైతులకు అధిక ఆదాయం లభిస్తుందని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పశుసంవర్ధక సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో పశువులకు ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ, టీకాలు, వంటి సేవలు అందించారు. అనేక మంది రైతులు తమ పశువులను తీసుకువచ్చి వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా అధికారులు పశువుల సంరక్షణ, పోషణ, వ్యాధి నివారణ చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. పలువురు ప్రసంగిస్తూ, ఇలాంటి శిబిరాలు గ్రామీణ రైతులకు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ముఖ్యంగా పశువులకు ఇన్సూరెన్స్ సదుపాయం తీసుకోవడం ద్వారా అనుకోని నష్టాల నుంచి రక్షణ పొందవచ్చని సూచించారు. రైతులు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు శ్రీనివాస్ వర్మ, రాంబాబు, పశుసంవర్ధక శాఖ ఏడి వెంకటముని నాయుడు, మార్కెట్ యార్డ్ కార్యదర్శి శంకర్ రెడ్డి, మర్రికుంటపల్లి సర్పంచ్ రెడ్డి రాం, గ్రామ నాయకులు చల్లయ్య, టిడిపి సీనియర్ నాయకులు చిన్న రెడ్డయ్య, అంకయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో రైతులు హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు. ఈ శిబిరం ద్వారా పశువుల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు రైతుల ఆర్థిక స్థితి బలోపేతం అవుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## తంబళ్లపల్లె అభివృద్ధికి 2047 విజన్ భవిష్యత్ ప్రణాళిక

### స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి

**తంబళ్లపల్లె మార్చి 30 ప్రభాతవార్త ః**
తంబళ్లపల్లె నియోజకవర్గంలోని ఆరు మండలాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 2047 విజన్ భవిష్యత్తు ప్రణాళికలతో ముందడుగు వేయడానికి సహకరించాలని నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి సూచించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో స్వర్ణాంధ్ర విజన్ వార్షికోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరు మండలాల అన్ని శాఖల మండల స్థాయి అధికారులతో 2017 విజన్ మరియు పి4 పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తంబళ్లపల్లె అభివృద్ధికి 202627 ఆర్థిక సంవత్సరానికి అభివృద్ధి పనుల ప్రణాళికలను అధికారులు గుర్తించి నివేదికలు ఇవ్వాలని సూచించారు. మండలాల వారిగా ఏడాదిగా పి4 కార్యక్రమం ద్వారా చేపట్టిన అంశాలపై చర్చించారు. పి 4 కార్యక్రమంలో పేదరిక నిర్మూలనలో భాగంగా వారి ఆర్థిక పరిస్థితి మెరుగుపడటానికి మార్గదర్శకులను గుర్తించాలన్నారు. వారిని గుర్తించి భవిష్యత్తులో పేదరికం రూపుమాపడానికి సహకరించాలన్నారు. 20 47 విజన్ లో భాగంగా మండలాలలో అన్ని శాఖల అధికారులు తాగునీరు, సాగునీరు, రోడ్లు, వ్యవసాయం, ఉపాధి, ఐకెపి, హౌసింగ్, పశుసంవర్ధక శాఖ, శిశు సంక్షేమం, హార్టికల్చర్, సిరికల్చర్, విద్యుత్, సూర్య ఘర్, మౌలిక సదుపాయాల కల్పన తోపాటు పలు సమస్యలపై క్షేత్రస్థాయిలో గుర్తించాలని సూచించారు. అనంతరం కురబలకోట మండలానికి చెందిన పి4లో 129 కుటుంబాలను దత్తత తీసుకున్న మార్గదర్శకులు కాకర్ల సుధీర్, శెట్టి సీతారాం, గుర్రాల మనోజ్ కుమార్ లను ప్రభుత్వం తరపున స్పెషల్ ఆఫీసర్ చంద్రశేఖర్ రెడ్డి ఘనంగా సన్మానించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాపూజీ పట్నాయక్, పశుసంవర్ధక శాఖ ఏడి సుమిత్ర, పంచాయతీ రాజ్ డి ఈ మునిరాజ్, సిడిపిఓ సుజాత,ఏపీఎం గంగాధర్, 20 47 విజన్ అధికారి రెడ్డప్ప, సభ్యులు,ఆరు మండలాల ఎంపీడీవోలు, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, ఏఈ లు, అధికారులు, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్ప రెడ్డి, మాజీ జెడ్పిటిసి రామచంద్రులు తదితరులు పాల్గొన్నారు.




## పట్టణంలోని సమస్యలపై వినతులు స్వీకరించిన తనుజా రెడ్డి

**పీలేరు మార్చి 30 ప్రభాతవార్త:**
అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి సతీమణి నల్లారి తనుజా రెడ్డి మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ పీలేరు మండల మహిళా అధ్యక్షురాలు పురం రెడ్డమ్మ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తనూజ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళలు పట్టణంలో ఉన్న సమస్యలు ఆమె దృష్టికి తీసుకు వెళ్లడంతో సానుకూలంగా స్పందించి ఎమ్మెల్యే పి ఏ సత్యనారాయణ ద్వారా పలు సమస్యలు పరిష్కరించాలని అధికారులను కోరడం జరిగింది. పట్టణంలోని మోడల్ కాలనీలో కాలువపై అక్రమంగా ఇండ్లు నిర్మిస్తున్నారని పలువురు తనుజా రెడ్డికి ఫిర్యాదు చేయడంతో సంబంధిత అధికారులను చర వాణి ద్వారా మాట్లాడి సమస్యలు పరిష్కార మార్గం చూపించాలని కోరారు. అంతేకాకుండా ఇంటి స్థలం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికి మూడు సెంట్లు చొప్పున ఇండ్ల స్థలాలు ఇస్తామని అందరికీ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ పురం రామమూర్తి, డైరెక్టర్లుకలప రవి, గోళ్ళ కిషోర్ నాయుడు, సాధన, రమాదేవి, లక్ష్మీకాంతమ్మ, రహంతుల్లా, రెడ్డి ముని, తదితరులు పాల్గొన్నారు.



# మూల్యాంకన కేంద్రంలో వసతులు కల్పించాలి

**ఎడ్యుకేషన్ మార్చి 30 ప్రభాతవార్త :**

వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఏప్రిల్ 6 వ తేదీ నుండి 15 వ తేదీ వరకు కడప మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్ మెయిన్ నందు జరగనున్న పదవ తరగతి మూల్యాంకన కేంద్రంలో తగు వసతులు కల్పించాలని యుటిఎఫ్ జిల్లా శాఖ విద్యాశాఖాధికారి షేక్ షంషుద్దీన్‌కు విజ్ఞప్తి చేసింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి తీవ్రత అధికంగా ఉన్నందున మూల్యాంకన కేంద్రంలో చలువ పందిర్లు, కూలర్లు, ఫ్యాన్లు తగినన్ని ఏర్పాటు చేయాలని కోరారు. అలాగే మంచినీటి వసతితోపాటు, మజ్జిగను కూడా అందజేయాలని విజ్ఞప్తి చేశారు. ఉపాధ్యాయులు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉన్నందున ఆరోగ్య సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. మూల్యాంకన విధులకు 58 సంవత్సరాల వయస్సు పైబడిన ఉపాధ్యాయులను, దీర్ఘకాలిక జబ్బులతో బాధపడుతున్న వారిని, వికలాంగులను, గర్భిణీలను, చంటి బిడ్డల తల్లులకు మినహాయింపు ఇవ్వాలని కోరారు. గత ఏడాది పదవ తరగతి పరీక్షా విధులు నిర్వహించిన చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్మెంటల్ అధికారులు, ఇన్విజిలేటర్స్‌గా విధులు నిర్వహించిన వారితోపాటు మూల్యాంకన విధులు నిర్వహించిన వారిలో చాలామంది ఉపాధ్యాయులకు ఇప్పటివరకు రెమ్యూనరేషన్ చెల్లించలేదని తెలిపారు. గత సంవత్సరపు



రెమ్యూనరేషన్ అమోంట్ ను తక్షణం చెల్లించడంతోపాటు, ఈ ఏడాది విధులు నిర్వహించే ఉపాధ్యాయులకు జాప్యం లేకుండా, సకాలంలో పారితోషికాన్ని చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ చేసిన వినతిపై డీఈఓ షేక్ షంషుద్దీన్ మాట్లాడుతూ మూల్యాంకన కేంద్రంలో వసతి సౌకర్యాలను కల్పించడంలో రాజీపడబోమన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని తగు జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎస్.ఎజాస్ అహమ్మద్, జి.గోపీనాథ్ పాల్గొన్నారు.

ఆది చెన్నకేశవ స్వామి ఆశీర్వాదంతో

## ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి



**బద్వేల్ అర్బన్ మార్చి 30 ప్రభాతవార్త :**

శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ఆది చెన్నకేశవ స్వామి ఆశీర్వాదంతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి అన్నారు, సోమవారం మున్సిపాలిటీ పరిధి చెన్నంపల్లి పరిధిలో వెలసిన శ్రీ ఆది చెన్నకేశవ స్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి సతీమణి పద్మావతి పెద్దిరెడ్డి రామసుబ్బారెడ్డి సతీమణి శ్రీవాణితో పాటు పలువురు స్వామివారిని దర్శించుకున్నారు, వారికి ఆలయ కమిటీ చైర్మన్ పంగా చెన్న కృష్ణారెడ్డి, దేవా దాయ శాఖ అధికారి రామలింగారెడ్డి, ఆలయ పూజారి రమేష్ శర్మ స్వామి వారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి వస్త్రంతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు, అనంతరం మున్సిపల్ కమిషనర్ వాకమల్ల వెంకట నరసింహారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సమయంలో ఆది చెన్నకేశవ స్వామి వారిని దర్శించుకోవడం వల్ల అజ్ఞానం తొలగి సకల పాపాలు హరించిపోతాయి మోక్షం లభిస్తుందని వారు తెలిపారు, స్వామి వారి ఉత్సవా లో భక్తాదులందరూ విరి విరిగా పాల్గొని స్వామివారిని దర్శించుకుని స్వామివారి కృపకు పాత్రులు కావాలన్నారు, ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ ఎంపికలు




**ప్రొద్దుటూరు మార్చి 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గౌతమి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఇంజనీరింగ్ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థినులకు సోమవారం ప్రాంగణ ఎంపికల నియామకాలు జరిగినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రామసుబ్బమ్మ తెలిపారు. బెంగళూరులోని ప్రముఖ ఐటీ కంపెనీ డిఎంఎక్స్ టెక్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు హైదరాబాదులోని ప్రముఖ ఐటీ కంపెనీ ఫ్రెష్ రూట్స్ టెక్నాలజీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలు కలిసి సంయుక్తంగా ఈ నియామకాలు చేపట్టినట్లు తెలిపారు అందులో భాగంగా విద్యార్థులకు ఆప్టిట్యూడ్ టెక్నికల్ మరియు హెచ్ఆర్ ఇంటర్వ్యూలు ఇలాంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు ఈ నియామకాల్లో కళాశాలలోని సిఎస్ ఈ మరియు ఈసీఈ విభాగాల నుండి పది మంది విద్యార్థులు ఎన్నికైనట్లు కళాశాల ప్లేస్మెంట్ అధికారి సురేంద్ర తెలిపారు ఎన్నికైన విద్యార్థినుల వార్షిక ఆదాయం 3.5 లక్షలు ఉంటుందని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ బాబమ్మ డైరెక్టర్లు నాగురు రవీంద్రారెడ్డి కోడైరెక్టర్ శైలూష డిప్లమా ప్రిన్సిపల్ వై ప్రకాష్ రావు వివిధ విభాగ అధిపతులు ఆలీ సుకుమార్ జాబిర్ డాక్టర్ లావణ్య అధ్యాపక మరియు అధ్యాపకేతర బృందం ఎంపికైన విద్యార్థినులను అభినందించారు.

## వైభవంగా ఆది చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు



**బద్వేలు అర్బన్, మార్చి 30, ప్రభాత వార్త**

శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ ఆది చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవాలు ఘనంగా కొనసాగుతున్నాయి. మూడవ రోజు సందర్భంగా సోమవారం ఉదయం స్వామివారికి అభిషేకం, హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలుగా బద్వేల్ మున్సిపల్ కమిషనర్ వాకమల్ల నరసింహారెడ్డి, సతీమణి నారాయణమ్మ, పెద్దిరెడ్డి వేణుగోపాల్ రెడ్డి, సతీమణి సుభద్ర, వాకమల్ల బాల నరసింహారెడ్డి, సతీమణి పద్మావతి, పెద్దిరెడ్డి రామసుబ్బారెడ్డి, సతీమణి శ్రీవాణి పాల్గొన్నారు. సాయంత్రం స్వామివారిని హంస వాహనంపై గ్రామ వీధుల్లో అంగరంగ వైభవంగా ఊరేగించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పంగా చెన్నకృష్ణారెడ్డి, ఈవో రామలింగారెడ్డి, పంగా బ్రహ్మానందరెడ్డి, వాకమల్ల సుధాకర్ రెడ్డి, వాకమల్ల శివరామిరెడ్డి, ప్రధాన అర్చకులు సాయి చైతన్య, ఆలయ సిబ్బంది, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనదారునికి గాయాలు...

**ముద్దనూరు,మార్చి 30, ప్రభాతవార్త:**

ముద్దనూరు పులివెందుల ప్రధాన రహదారి మండల పరిధిలోని నల్లబల్లె వంకా సమీపంలో నాలుగు లైన్ల రహదారి నిర్మాణ పనుల భాగంగా కాంట్రాక్టర్ వంక సమీపంలో నిర్మించే బ్రిడ్జి నిర్మాణ గుంతలో ఆదివారం అర్ధరాత్రి ప్రమాదవశాత్తు ముద్దనూరు వైపు నుంచి పులివెందులకు వైపు వెళ్లే ద్విచక్ర వాహనదారుడు బ్రిడ్జి నిర్మాణ గుంతలో పడి తలకు, కాళ్లకు బలమైన గాయాలు కావడంతో అతను స్పృహ కోల్పోయాడు అతని వద్ద ఎలాంటి ఆధారాలు లేవని సెల్ఫోన్ స్విచ్ ఆఫ్ అయిందని తెలిపారు. స్థానికులు 108 వాహనానికి సమాచారం ఇవ్వగా సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని గాయపడిన వ్యక్తిని ప్రొద్దుటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఘనంగా శ్రీ అగస్త్యేశ్వర స్వామి మిరవణీ

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 30, ప్రభాతవార్త**

పట్టణ నడిబొడ్డున వున్న అగస్త్యేశ్వర ఆలయంలో సోమవారం సాయంత్రం దేవస్థానం వారిచే ఆలయ కార్యనిర్వహణా ధికారి కే.వి.రమణ, ఆలయ చైర్మన్ వంగల నారాయణ రెడ్డి, పాలక మండలి సభ్యుల ఆధ్వర్యంలో స్వామి అమ్మ వార్ల మిరవణి ఆలయం లోపల నిర్వహించారు. భక్తాదులు స్వామి వారి యొక్క సేవలో పాల్గొని స్వామి అమ్మవార్ల అనుగ్రహం పొంది తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.



అగస్త్యేశ్వరాలయంలో జరుగుచున్న మిరవణి మహోత్సవం

## కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు రాష్ట్రానికే తలమానికం : మంత్రి





**ఒంటిమిట్ట మార్చి.30.ప్రభాతవార్త**

ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా, శ్రీ సీతారామ కళ్యాణోత్సవం నిర్వహణలో భాగంగా సోమవారం కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఒంటిమిట్టకు రావడం జరిగింది. ఈ సందర్భంగా రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తి. జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మండల టిడిపి నాయకులు కార్యకర్తలు ఇంచార్జ్ మంత్రికి గజమాలలతో ఘనంగా ఆలయం వద్దకు స్వాగతం పలికారు. అనంతరం టీటీడీ పర్యవేక్షణలో ఆలయ అర్చకులు వేదమంత్రాలతో ఆలయంలోకి ఘన స్వాగతం పలికి ఆలయ ప్రదక్షిణ గావిస్తూ అంతరాలయంలోకి తీసుకెళ్లారు. ఆమె గోత్రనామాలతో శ్రీ కోదండ రామస్వామికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి మధ్యమండపంలో వేద ఆశీర్వచనం గావించి తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి అమ్మవారి పసుపు కుంకుమతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఆలయంలో ఆమె మాట్లాడుతూ ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు ఆంధ్ర రాష్ట్రానికి తలమానికంగా నిలుస్తున్నాయని టీటీడీ పరిపాలనలో బ్రహ్మోత్సవాలు అద్భుతంగా జరుగుతున్నాయని కళ్యాణోత్సవానికి సీఎం దంపతులు హాజరు కావడం ఎంతో విశేషం అన్నారు. ప్రతి కార్యక్రమాన్ని ఎంతో క్రమశిక్షణతో విజయవంతంగా పూర్తి చేయాలని ఆశించారు.

## జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలో ప్రతిభ



**సిద్దవటం మార్చి 30 ప్రభాతవార్త**

జాతీయ స్థాయి కిక్ బాక్సింగ్ పోటీలో భాకరాపేటకు చెందిన పురమా భువన శృతి ఉత్తమ ప్రతిభ కనబరచినట్లు ఆమె తల్లిదండ్రులు తెలిపారు. సోమవారం వారు మాట్లాడుతూ ఈ నెల 26 నుండి 29 వరకు చెన్నై లోని వినాయక మిషన్ యూనివర్సిటీ వేదికగా జరిగిన అస్మిత ఖేలో ఇండియా జాతీయ స్థాయి మహిళల కిక్ బాక్సింగ్ ఛాంపియన్షిప్ జరిగాయన్నారు. కడప నగరంలోని నాగార్జున మోడల్ స్కూల్ లో చదువుతున్న తమ కుమార్తె పురమా భువన శృతి ఉత్తమ ప్రతిభ కనబరచి 5వ స్థానంలో నిలిచిందన్నారు. కోచ్ గణేష్ ప్రత్యేక చొరవ వల్ల తమ కుమార్తె జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తోందన్నారు. భవిష్యత్తులో జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించడమే తన లక్ష్యమని భాకరాపేట కు చెందిన పురమా భువన శృతి తెలిపారు. తమ కూతురు ప్రదర్శన పట్ల తల్లితండ్రులు పురమా శ్రీనివాసులు, పుత్తా రేణుకాదేవి లు సంతోషం వ్యక్తం చేశారు.

## పేదల సొంతింటి స్వప్నం

## సహకారం చేయాలన్నదే ప్రభుత్వ లక్ష్యం..

**యర్రగుంట్ల మార్చి 30, ప్రభాతవార్త:**

యర్రగుంట్ల ప్రొద్దుటూరు రోడ్డులో గల ఎన్టీఆర్ నగర్ నందు ప్రభుత్వ నిర్మించిన 1584 టిట్కో గృహాలను సోమవారం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షుడు భూపేష్ రెడ్డి లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు ఆయన మాట్లాడుతూ.. పేదల సొంతింటి స్వప్నం సహకారం చేయాలనే లక్ష్యంగా పీఎం ఆవాస్ యోజనఎన్టీఆర్ ఇల్లు పథకంలో భాగంగా ఇల్లు లేని వారికి టిట్కో గృహాలను నిర్మించి అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ మండల ఇంచార్జ్ మలిరెడ్డి మధుసూదన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శేష ఫణి, తాసిల్దార్ అమరేశ్వరి టిట్కో డి ఈ బలరామయ్య ఏఈ నరేష్ కుమార్ కూటమి కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సీతారామ కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహించాలి






**ఒంటిమిట్ట మార్చి.30 ప్రభాతవార్త**

ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల్లో, శ్రీ సీతారామ కళ్యాణోత్సవం నిర్వహణలో భాగంగా సోమవారం కడప జిల్లా ఇన్చార్జి మంత్రి సవిత ఒంటిమిట్టకు రావడం జరిగింది. ముందుగా ఆమె కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి. శ్రీధర్, టీటీడీ జేఈవో వీరబ్రహ్మం, సి వి ఎస్ ఓ మురళీకృష్ణ ఆలయంలోకి వెళ్లి స్వామి వారిని దర్శించడం జరిగింది. అనంతరం వారు బ్రహ్మోత్సవాలకు వస్తున్న భక్తుల సౌకర్యార్థం టిటిడి అధికారులు ఏర్పరిచిన ప్రత్యేక క్యూ లైన్ లను వెలుపల, లోపలి భాగాల్లో సేద తీర్చుకునేందుకు జర్మనీ షెడ్లను అన్న ప్రసాద కేంద్రాలను కళ్యాణ వేదిక, పరిసర భాగాలను పరిశీలించారు. టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించే గుత్తేదారులు పనులన్నీ క్రమశిక్షణతో పూర్తి చేయాలన్నారు. అనంతరం ఆలయం వద్ద టీటీడీ పరిపాలన భవనంలో ఉన్నతాధికార సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి మంత్రి మాట్లాడుతూ ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాలు రాష్ట్రానికే తలమానికంగా నిలుస్తున్నాయని కఠిన దీక్షతో సీతారామ కళ్యాణోత్సవాన్ని దిగ్విజయంగా పూర్తి చేసి భక్తుల మన్ననలు పొందాలన్నారు. ఏప్రిల్ ఒకటో తేదీన నిర్వహించే సీతారామ కళ్యాణోత్సవానికి స్వామివారికి సమర్పించే పట్టు వస్త్రాలతో ప్రభుత్వ లాంఛన ప్రాయంగా ముఖ్యమంత్రి దంపతులు ఒంటిమిట్టకు రానున్న నేపథ్యంలో అధికారులకు దిశా నిర్దేశితం తెలపడం జరిగింది. ప్రత్యేకంగా టీటీడీ వారు నిర్వహించే ఏర్పాట్లను పరిశీలించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సీతారామ కళ్యాణోత్సవ నిర్వహణకు జిల్లా క్షేత్రస్థాయి ప్రభుత్వ అధికారులు టిటిడి అధికారులు కలిసికట్టుగా సమన్వయంగా పనిచేసి కళ్యాణాన్ని దిగ్విజయం చేయాలన్నారు. ఒంటిమిట్టలో ట్రాఫిక్ పై పోలీసులు ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. స్వామివారి కళ్యాణోత్సవానికి వస్తున్న భక్తులకు మౌలిక సౌకర్యాల విషయంలో ఎటువంటి కొరత ఉండకూడదన్నారు. సక్రమంగా అన్ని లభ్యం కావాలన్నారు. ప్రధానంగా వేసవికాలం కావడం చేత ఎప్పటికప్పుడు భక్తులకు మజ్జిగ మంచినీరు అన్న ప్రసాదాలు విరివిగా అందించాలన్నారు. ప్రసాదం కౌంటర్ల వద్ద గ్యాలరీల వద్ద భక్తుల తోపులాట లేకుండా పోలీసులు రక్షణ కల్పించాలన్నారు. కళ్యాణోత్సవంలో చిన్న పొరపాటు కూడా ఉండకూడదని ఏ విషయంలోనూ సిబ్బంది రాజీ ఉండకూడదన్నారు. భక్తుల వాహన నిలుపుదల ప్రదేశాలలో పోలీసులు గట్టి నిగా పెట్టాలన్నారు. తనిఖీలు ముమ్మరంగా చేయాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కళ్యాణోత్సవంలో పాల్గొంటున్న భక్తులకు ముందుగానే ప్రసాదం అందించేందుకు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. భక్తుల సౌకర్యార్థం ఎండ ఉక్కపోత దృష్టిలో ఉంచుకొని ప్రతి గ్యాలరీలో ఆరోగ్య వైద్య సిబ్బందిని పర్యవేక్షణగా నియమిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ కళ్యాణం తిలకించేందుకు ఎల్ఈడి స్క్రీన్ టీవీలు ఏర్పాటు చేశామన్నారు. మే ఐ హెల్ప్ యు అనే సేవకులను భక్తుల సౌకర్యాలను తీర్చేందుకు నియమిస్తున్నామన్నారు. భారీ సంఖ్యలో భక్తులు కళ్యాణోత్సవానికి తరలి వచ్చే అవకాశం ఉందని భద్రతా, పార్కింగ్ ,అన్న ప్రసాదాల పంపిణీ, తాత్కాలిక మరుగుదొడ్లు, నిరంతరాయ విద్యుత్, ప్రథమ చికిత్స కేంద్రాలు, ఆర్టీసీ బస్సు సౌకర్యం, హెల్ప్ డెస్కులు, సూచిక బోర్డులు, పారిశుధ్యం, పబ్లిక్ అడ్రస్ సిస్టం వంటి అన్ని విభాగాలు బాధ్యతాయుతంగా పనిచేస్తున్నట్లు వివరించాడు. టీటీడీ తరపునుంచి కళ్యాణంలో భక్తులకు నిర్వహించిన ఏర్పాట్లపై టీటీడీ జేఈవో స్పష్టంగా వివరించడం జరిగింది. సూపరింటెంట్ ఆఫ్ పోలీస్ , సి వి ఎస్ ఓ మాట్లాడుతూ భక్తుల ,వాహనాల నియంత్రణకు అనుగుణంగా అన్ని భద్రత ఏర్పాట్లు చేస్తున్నట్లు స్పష్టం చేశారు. కమాండ్ కంట్రోల్ ద్వారా భక్తులకు సమస్యలు తలెత్తిన వెంటనే స్పందించేందుకు టోల్ ఫ్రీ నెంబర్లను ఏర్పాటు చేశామని వివరించారు. ఏదేమైనప్పటికీ శ్రీ కోదండ రామస్వామి కళ్యాణోత్సవం అత్యంత భక్తి శ్రద్ధలతో, వేడుకగా, ఎటువంటి అపచారం లేకుండా పూర్తి బాధ్యతతో అధికారులందరూ సమిష్టిగా కృషిచేసి విజయపథంగా పూర్తి చేయాలని సమావేశంలో ఇంచార్జ్ మంత్రి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాజంపేట సబ్ కలెక్టర్ భావన, ఏఎస్పి మనోజ్ రామ్నాథ్ హెగ్డే, కమలాపురం పుత్త .కృష్ణ చైతన్య రెడ్డి, రెడ్డప్పగారి శ్రీనివాసుల రెడ్డి, రాజంపేట టిడిపి ఇన్చార్జ్ జగన్మోహన్ రాజు, భూపేష్ రెడ్డి, తదితర ప్రభుత్వాధికారులు, టీటీడీ అధికారులు పాల్గొన్నారు.

## వీఆర్ఓలు అశోక్, రాజశేఖర్ రెడ్డిలకు పదోన్నతి

**రాజుపాళెం, మార్చి 30, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని కొర్రపాడు విఆర్ఓ జి.అశోక్ కుమార్, వెలవలి వీఆర్ఓ కె.రాజశేఖర్ రెడ్డిలకు సీనియర్ అసిస్టెంట్ లుగా పదోన్నతి లభించినది. ఈ విషయ మై మండల రెవెన్యూ కార్యాలయంలోని పలువురు అధికారులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. అశోక్ కుమార్ జిల్లా కలెక్టర్ ఆఫీసులో సీనియర్ అసిస్టెంట్ గా, రాజశేఖర్ రెడ్డి జమ్మలమడుగు ఆర్డిఓ ఆఫీస్ సీనియర్ అసిస్టెంట్ గా పదోన్నతి లభించినది.

## తహసిల్దార్‌గా రవీంద్రారెడ్డి

**కలసపాడు, మార్చి 30 ప్రభాతవార్త:**

మండలంలోని తహసిల్దారుగా బాధ్యతలు సోమవారం ఆయన పులివెందుల ఆర్ డి ఓ ఆఫీస్ నుంచి బదిలీ కలసపాడు తహసిల్దార్ గా సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. మండలంలో ఏ సమస్యలు ఉన్న నా దృష్టికి తెస్తే అక్కడక్కడ పరిశీలిస్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా పీ4 వార్షికోత్సవ వేడుకలు



**బద్వేలు, మార్చి 30, ప్రభాతవార్త**

బద్వేల్ నియోజకవర్గంలో పీ 4 జీరో పావర్టీ కార్యక్రమం తొలి వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఏ. చంద్రమోహన్, టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జ్ కె. రితేష్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం ఈ కార్యక్రమం బద్వేల్‌లోని ఎస్‌బివిఆర్ ఆడిటోరియంలో జరిగింది. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం వరకు సాగిన ఈ వేడుకల్లో సెంచరీ ప్యానెల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు, కొండ రామకృష్ణ రెడ్డి, బంగారు కుటుంబాలు, నియోజకవర్గంలోని ఎంపీడీఓలు, హెడ్‌క్వార్టర్స్ ఎంఆర్‌ఓలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు వర్చువల్‌గా ప్రారంభించారు. పేదరిక నిర్మూలనలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, గత ఏడాది కాలంలో సాధించిన పురోగతిని వివరించారు. జీరో పావర్టీ ద్వారా ప్రతి కుటుంబానికి ఆర్థిక స్థిరత్వం కల్పించడం, సమగ్ర అభివృద్ధి సాధించడం లక్ష్యమని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సేవలు అందించిన మార్గదర్శులకు సన్మానాలు నిర్వహించి ప్రశంసా పత్రాలు అందజేశారు. ముఖ్యంగా సెంచరీ ప్యానెల్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రతినిధులు, కొండ రామకృష్ణ రెడ్డిని అభినందించారు. ఈ వేడుకల ద్వారా గత ఏడాది విజయాలను సమీక్షిస్తూ, భవిష్యత్తులో మరింత అభివృద్ధి సాధించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. బద్వేల్ నియోజకవర్గంలో జీవనోపాధి, విద్య, పారదర్శక పాలన రంగాల్లో ఈ కార్యక్రమం కీలక మైలురాయిగా నిలిచిందన్నారు.

## ఉచిత పశు వైద్య శిబిరం



**రాజుపాళెం, మార్చి 30, ప్రభాతవార్త:**

పాడి పంట రైతుకు రెండు కళ్ళలాంటివని, పాడి పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం అనేక సహాయ సహకారాలు అందిస్తున్నదని దాన్ని సద్వినియం చేసుకొని పాడి పరిశ్రమను అభివృద్ధి చేయాలని మార్కెట్ యార్డ్ చైర్మన్ వద్ది సురేఖ, టంగుటూరు సహకార పరపతి సంఘం చైర్మన్ మానిక్రింది భాషలు అన్నారు. మండల పరిధిలోని టంగుటూరు గ్రామంలో సోమవారం మార్కెట్ యార్డు సౌజన్యంతో, పశు వైద్య శాఖ సహకారంతో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించడమైనది. ఈ పశు వైద్య శిబిరంను మార్కెట్ యార్డ్ చైర్మన్ సురేఖ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ ఉచిత పశువైద్య శిబిరంను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భాష మాట్లాడుతూ పాడి పరిశ్రమ అభివృద్ధి చెందితే రైతులకు ఎంతో లాభ సాటి అని తెలిపారు. పశువులకు పలు రకాల వైద్య సేవలను అందించారు. గొర్రెలకు, మేకలకు నట్టల నివారణ మందులు తాపించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పి.లక్ష్మణ్ కుమార్, సెక్రటరీ రత్నరాజు, ఏడి డాక్టర్ సరస్వతి, డాక్టర్ ప్రదీప్ కుమార్ రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సంజీవరెడ్డి, వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

## రామేశ్వరంలో బ్రహ్మోత్సవ

# వైభవం.. సర్వం సిద్ధం.!

**ప్రొద్దుటూరు అర్బన్ మార్చి 30 ప్రభాత వార్త**



ముక్తిని ప్రసాదించే ఆ పరమ శివుని దివ్య లీలకు వేళయ్యింది.. లోకకళ్యాణార్థం రామేశ్వర క్షేత్రంలో వేంచేసి ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత ముక్తి రామ లింగేశ్వర స్వామి.. అలాగే శ్రీ కాశీ అన్నపూర్ణేశ్వరి దేవి సమేత హనుమత్ లింగేశ్వర స్వామి దేవస్థానాలు బ్రహ్మోత్సవాలకు ముస్తాబయ్యాయి. భక్తిపారవశ్యంలో మునిగితేలేందుకు భక్తులు వేచిచూస్తున్న ఈ మహోత్సాన్యానికి రంగం సిద్ధమైంది. బ్రహ్మోత్సవాల వివరాలు ఈ ఏడాది బ్రహ్మోత్సవాలు మార్చి 31.03 2026.. మంగళవారం..నుండి ఏప్రిల్ 11.04.2026..శనివారం.. వరకు అత్యంత అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల క్రమంలో క్షేత్రానికి విచ్చేసే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీధర్ తెలిపారు.. దూరప్రాంతాల నుండి వచ్చే భక్తులకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిఘా పెంచారు..వసతులు..తాగునీరు, క్యూలైన్లు, ఇతర మౌలిక సదుపాయాలను సిద్ధం చేశారు.

## పులివెందులలో ఘనంగా

## ‘పి4 బడ్జెట్ అవగాహన కార్యక్రమం’

**పులివెందుల మార్చి 30 ప్రభాత వార్త :**



పులివెందుల పట్టణంలో పి4 బడ్జెట్ అవగాహన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఇస్తా ఆడిటోరియంలో జరిగిన పి4 బడ్జెట్ అవగాహన కార్యక్రమంనకు ముఖ్య అతిథిగా పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మా రెడ్డి లతా రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ బడ్జెట్ లక్ష్యాలు మరియు అభివృద్ధి ఫలాలను ప్రజలకు క్షేత్రస్థాయిలో చేరవేయడం కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్ కేటాయింపులు కేవలం గణాంకాలకే పరిమితం కాకుండా, సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యేలా వివరించడం ద్వారా సంక్షేమ పథకాలపై అవగాహన పెరుగుతుందని పేర్కొన్నారు. అనంతరం ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడం, మహిళల సాధికారతకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలకు బడ్జెట్‌లో ప్రత్యేక ప్రాముఖ్యత కల్పించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు మరియు ప్రజలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

